ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 13, ఆగస్టు 2024 16 పేజీలు




## వెడ్డింగ్ డెస్టినేషన్ సెంటర్‌గా కిన్నెరసాని

భద్రాద్రి జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం...

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క

జిల్లాను పర్యాటకం అనే పదానికిఒక పర్యాయపదంగా తీర్చిదిద్దుతాం : మంత్రి జూపల్లి

8 లో..

### తొడగొడుతున్న..


# తోడేళ్లు

### ఏజెన్సీలో బరితెగించిన ఇసుకాసురులు

ప్రభుత్వం మారినా ఏజెన్సీలో ఇసుక దోపిడీ ఆగడంలేదు. ఇసుక రవాణాపై కొత్త సర్కారు విధించిన ఆంక్షలు అమలుకావడం లేదు. ఇసుక దోపిడీలో రాటుదేలి పోయిన ఇసుకాసురులు యథేచ్ఛగా పాతపాటే పాడుతున్నారు. అమ్యామ్యాలకు అలవాటుపడిన సదరు అధికారులు చీకటి వ్యాపారానికి స్నేహహస్తం అందిస్తూనే ఉన్నారు. మణుగూరు మండలంలోని రామానుజవరం, సాంబాయిగూడెం ర్యాంపుల సాక్షిగా ఎస్కార్ట్ వాహనాలతో భారీగా తరలిపోతున్న ఇసుక లారీలు అక్రమానికి నిలువెత్తు నిదర్శనమవుతున్నాయి. టీజీఎండీసీ నిబంధనలను వెక్కిరిస్తున్నాయి.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి

2వ పేజీలో...






- చీకటి వ్యాపారానికి చేయూతనిస్తున్న అధికారులు
- రామానుజవరం, సాంబాయిగూడెం ర్యాంపులే వేదికలు
- ఎస్కార్ట్ వాహనాలతో యథేచ్ఛగా ఇసుక రవాణా
- అపార్టుమెంట్లకు క్యూ కడుతున్న ఇసుక లారీలు
- కాంగ్రెస్ సర్కారులోనూ అమలుకాని ఆంక్షలు



16వ పేజీలో...



### ప్రపంచ పటంలో పర్యాటకంగా తెలంగాణకు

# గుర్తింపు తెస్తాం

- టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధం
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క
- బౌద్ధస్థూపం, భక్తరామదాసు ధ్యాన మందిరంలను సందర్శించిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, జూపల్లి

నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త

ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రంకు పర్యాటకంగా గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇందనశాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. సోమవారం నేలకొండపల్లిలోని దక్షిణ భారతదేశంలోనే అతిపెద్దదైన బౌద్ధస్థూపంను ఉపముఖ్యమంత్రి, భట్టివిక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామరెడ్డితో కలిసి సందర్శించారు.



9వ పేజీలో...

## నిద్రలేచింది మొదలు... పనిలో నిమగ్నమవ్వాలి

- ఏ గ్రామ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలి
- గ్రామ కార్యదర్శులపై ఎంపిడివోల పర్యవేక్షణ తప్పనిసరి
- వారి పనితీరును ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## రూ.30 కోట్లతో ఖమ్మం ఖిల్లాకు రూప్ వే

మీడియాతో డిప్యూటీ సీఎం, మంత్రులు తుమ్మల, జూపల్లి

3వ పేజీలో...

# తొడగొడుతున్న తోడేళ్ళు



పసర అటవీ శాఖ చెక్పోస్ట్ వద్ద ఇసుక రవాణాకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా పట్టుబడ్డ లారీలు



## (మొదటి పేజీ తరువాయి..)

మణుగూరు మండల సాంబాయిగూడెం ఇసుక రీచ్‌లో టీజీఎండీసీ నిబంధనల ఒక్కటి కూడా అమలు కావడం లేదనే ప్రజల ఆరోపణలపై అధికారుల నుండి సమాధానం లేదు. ఇక్కడ నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదంటే పెద్ద ఎత్తున ముడుపులు చేతులు మారాయనే ఆరోపణలకు బలం చేకూరుస్తుంది. దీంతో క్వారీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇసుక రీచ్‌లో అధిక నిల్వలు ఉంచి రాత్రి వేళల్లో వాటిని తరలిస్తున్నారు. రాత్రి వెళ్లే లారీలకు పైలెట్ ఎస్కార్ట్ వాహనాలతో మరీ తరలిస్తున్నారంటే ఇసుక అక్రమ రవాణా వ్యవహారం ఎంత తీవ్రస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు ప్రతిరోజు ఈ వ్యవహారం కొనసాగుతోంది. నిబంధన ప్రకారం ప్రతి రీచ్‌లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి అయితే ఏ రీచ్‌లో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయకపోవడంతో వెళ్తున్న ఇసుక ఎక్కడి నుంచి తరలివెళ్తుంది అన్న విషయంపై క్లారిటీ ఉండదు. లారీ డ్రైవర్లు క్లీనర్లు చెప్పే సమాచారంతో అధికారులు విచారించినా తమ రీచ్ నుంచి ఇసుక వెళ్లలేదని తప్పించుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ అధికారులు రీచ్‌లను తనిఖీ చేసినా అక్కడ లారీలకు సంబంధించిన ఆనవాళ్ళు కూడా ఉండవు కాబట్టి తాము సేఫ్‌గానే ఉంటామని రీచ్ నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ కారణంగానే జీరో దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వాస్తవంగా రీచ్‌ల నుంచి తరలివెళ్లే ఇసుక లారీల రికార్డులు కూడా ఖచ్చితంగా మెయింటెన్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ అలాంటివి ఏమీ కనిపించడం లేదు.

### అపార్ట్‌మెంట్ల కాంట్రాక్టర్లతో ముందే ఒంప్పదం ...

ఇసుక రీచ్‌ల నిర్వాహకులు అపార్ట్‌మెంట్ కట్టించే వారితో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ కట్టించే బిల్డర్లతో మాట్లాడుకున్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా క్వారీ చేయాల్సిన ప్రాంతం సరిహద్దు దాటి ఇసుక తోడుతున్నారు. రాత్రి వేళలో జీరో దందా చేసి చాలా లారీలు క్వారీ యజమానులవే కావడం గమనార్హం. అలా ముందుగా ఒప్పందం చేసుకున్న వారికి జీరో ఇసుక పంపించి కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయానికి ఎగనామం పెడుతున్నారు. అటునిబంధనలు తుంగలో తొక్కి లారీల్లో అధిక లోడు, ఇటు లారీల వద్ద ప్రైవేటు సైన్యంతో వసూళ్లు, జీరో దందాతో కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆదాయం గండి కొట్టి క్వారీ యజమానులు కోట్లు గడిస్తున్నారు. మరి ఇదంతా టీజీఎండీసీ అధికారులకు తెలియదా.. అంటే తెలిసే జరుగుతోందని బహిరంగగానే ఆరోపణలు వినపడుతున్నాయి. మిగతా ప్రభుత్వ విభాగాలకుచెందిన అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

### సాంబాయిగూడెం, రామంజావరం కేంద్రంగా జీరో ఇసుక దందా..?

సాంబాయిగూడెం, రామంజవరం కేంద్రంగా జీరో ఇసుక దందాకు వయ ములుగు జిల్లా మీదుగా వరండల్, హైదరాబాద్ ప్రాంతాలలో ఇసుక అక్రమ రవాణా తెర లేపారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందుకు సాక్ష్యంగా ఆగస్టు 7, 2024 రాత్రి ములుగు జిల్లా పస్రా అటవీ శాఖ చెక్‌పోస్ట్ వద్ద పట్టుబడిన 4 ఇసుక లారీలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి. పస్రా అటవీశాఖ సిబ్బంది ఎఫ్.ఆర్. బాలరాజు తెలిపిన కథనం ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం, రామాంజవరం నుండి 4 ఇసుక లారీలు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా పట్టుబడ్డాయని తెలిపారు. జీరో ఇసుక లారీలు పట్టుబడిన విషయం నిజమేనని. ప్రస్తుతం విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఒక్కొక్క ఇసుక లారీకి లక్ష రూపాయల పైగా ఫైన్ వేసినట్టు తెలియజేశారు.

# చిల్లర కష్టాలు

## మార్కెట్లో దొరకని రూ.10,20,50నోట్లు చిల్లర కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యాపారులు,ప్రజలు

**కరకగూడెం,ప్రభాతవార్త:**

మార్కెట్లో ఏ చిన్న వస్తువు కొనుగోలు చేయాలన్నా జేబులో రూ.10,20,50 తప్పని సరిగా ఉండాల్సిందే.రోడ్డుపక్కన ఉన్న టీస్టాల్‌లో టీ తాగాలన్నా,పానీపూరీ తినాలన్నా,కోట్లో కూరగాయలు కొనుగోలు చేసినా తప్పని సరిగా చిల్లర ఉండాల్సిందే.కానీ గత కొన్ని రోజులుగా మార్కెట్‌లో రూ.10,20,50 నోట్లు దొరక్క వ్యాపారులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం డిజిటల్ ప్రపంచంలో ఫోన్‌పే,గూగుల్ పే,పేటియం వంటి ఆన్‌లైన్ పేమెంట్లు వచ్చాయి.ఈ క్రమంలో ఈ చిల్లర సమస్య తలెత్తుతోంది.బ్యాంకు అధికారులు ఈ చిల్లర సమస్యను పరిష్కరించి రూ,10,20,50 నోట్లను వినియోగ దారులకు అందుబాటులో ఉంచాలని వ్యాపారులు,ప్రజలు కోరుతున్నారు.

### కమిషన్ ఇస్తేనే చిల్లర

వ్యాపారులకు రూ.10,20,50 నోట్లు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇదే అధునుగా భావించి కొంత మంది బ్రోకర్లు చిల్లర దందా నిర్యహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రతీ వ్యక్తి ఏ చిన్న వస్తువు కోనుగోలు చేసినా రూ.100,200,500 తీసుకొస్తున్నారు.దీంతో మరింత ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని వ్యాపారులు పేర్కొంటున్నారు.ప్రస్తుతం రూ,10 నోట్లు ఎక్కువగా చిరిగినవి రావడంతో వాటిని తీసుకోవడానికి వ్యాపారులు వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు.దీంతో మార్కెట్లో నోట్ల కొరత ఏర్పడుతుంది.రూ.10 నాణేలు కూడా చెల్లవేమోనని అయోమయంతో కొంత మంది వ్యాపారులు వినిగదారులు ఇవి తీసుకోవడం లేదు.ప్రజలకు 10 నాణేలపైన ఉన్న అపోహలను బ్యాంకు అధికారులు పోగొట్టి వాటి పై అవగాహన కల్పించాల్సిన అవసరముంది.అదే విదంగా వ్యాపారులకు బ్యాంకులలో చిల్లర కూడా ఇచ్చేవిదంగా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.



### చిల్లర సమస్య తీవ్రంగా ఉంది.

మార్కెట్లో ప్రధానంగా రూ. 10,20,50 నోట్ల కొరత తీవ్రంగా ఉంది.గ్రామీణ ప్రాంతాల నుంచి కిరాణ దుకాణాలకు వచ్చేవారు చాలా మందికి ఫోన్‌పే,గూగుల్‌పే వాడటం రాదు. వాళ్లు ఏదైన వస్తువులు కొనుగోలు చేసిన వెంటనే వారికి చిల్లర ఇవ్వడానికి రూ.10,20,50 నోట్లు లేక 3,4 నెలలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము.ఈ విషయంపై బ్యాంకు అధికారులు స్పందించి ఈ నోట్లను అందుబాటులో ఉండేలా చూడాలి.సయ్యద్ ఆరిఫ్‌హుస్సేన్ కిరాణ వ్యాపారి కరకగూడెం గ్రామం..



# రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ

**క్రైమ్ ఖమ్మం ఆగష్టు 12,ప్రభాతవార్త :**

ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి చికిత్స పొందుతున్న ముక్కాల రాజేష్ ను సోమవారం పలువురు నాయకులు సందర్శించి పరామర్శించారు. ఈ కార్యమ్రంలో కార్పొరేటర్లు ముక్కాల కమల, తోట వీరభద్రం, కన్నం వైష్ణవి, ప్రసన్న, కృష్ణ, మేకల సుగుణరావు, డిసిసిబి మాజీ ఛైర్మన్ నాగభూషయ్య, నగర భారాస అధ్యక్షుడు పగడాల నాగరాజు, షకీనా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండగలో మహిళలు సందడే సందడి

**రఘునాథపాలెం ఆగష్టు 12, ప్రభాతవార్త :**



బంజారా ఆరాధ్య దైవం తీజ్ పండగను కొర్లబోడు తండాలో మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆడిపాడి సందడే సందడి చేశారు. నృత్యాలు చేస్తూ డప్పు చప్పట్లతో తమ జాతి పండగను ఆనందోత్సవాలతో నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో ఆర్డినేటర్ భూక్యా చిన్నయ్యనాయక్, నాయకులు గుగులోతు సీతారాం, భూక్య కృష్ణ, బాలు, కృష్ణ, రవి, వెంగళ్, వీరన్న, నరేష్ పాల్గొన్నారు.

# నగరంలో విద్యుత్‌కు అంతరాయం

**కార్పొరేషన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

నగరంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 10గంటల వరకు దంసాలపురం సబ్‌స్టేషన్ నుండి ధంసలాపురం ఫీడరు మెయింటెనెన్స్ ఉన్నందున అధికారుల ఆదేశానుసారం విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఎండి అబ్దుల్ ఖదీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.. వీటిలో భాగంగా దంసలాపురం ఓల్డ్ కాలనీ, న్యూకాలనీ, సీతారాంపురం, కొత్తూరు ఏరియాలో కరెంట్‌కు అంతరాయం ఉంటుందన్నారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు దంసలాపురం సబ్‌స్టేషన్ నుండి కొత్తూరు ఫీడర్ మెయింటెనెన్స్ ఉంటుందన్నారు. వీటిలో భాగంగా ఎస్‌బిఐటి రోడ్డు ఏరియా, హార్వెస్ట్ స్కూల్ ఏరియా, అబ్దుల్ కలాం నగర్, శ్రీకృష్ణానగర్, మాణిక్యనగర్, రామచంద్రయ్యనగర్, ముస్తఫానగర్ సెంటర్, బోనకల్ క్రాస్‌రోడ్డు, పెట్రోల్‌బంక్, చెరువుబజార్, పార్శిబంధం, పాకబండ బజార్, ఏకలవ్యనగర్, అల్లిపురం రోడ్డు ఏరియాలో కరెంట్‌కు అంతరాయం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 12గంటల నుండి 2గంటల వరకు దంసాలపురం సబ్‌స్టేషన్ నుండి శ్రీరామ్‌నగర్ ఫీడరు మెయింటెనెన్స్ పనులు ఉంటాయన్నారు. వీటిలో భాగంగా సంభానినగర్, శ్రీరాంనగర్‌రోడ్డు నెంబర్ 1 టు 14 ఏరియాలో కరెంటు అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# సెల్‌ఫోన్ మాట్లాడుతూ చంకలో వాటర్ హీటర్

## ఖమ్మంలో ప్రాణాలు కోల్పోయిన చిరు వ్యాపారి

**ఖమ్మం, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని తీసింది. వాటర్ హీటర్ ఆన్ చేసి ఫోన్ వచ్చిన హడావుడిలో హీటర్ చంకలో పెట్టుకున్నాడో వ్యక్తి. కరెంట్ షాక్ కొట్టి అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది. సెల్ ఫోన్ మాట్లాడుతూ చంకలో వాటర్ హీటర్, ఖమ్మంలో ప్రాణాలు కోల్పోయిన చిరు వ్యాపారి సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడమే కాదు. ఫోన్ చెవిలో పెట్టుకుని ఏ పనిచేసినా అందులో ప్రమాదం పొంచి ఉంటుందని చెప్పడానికి ఖమ్మంలో చోటు చేసుకున్న ఈ ఘటన చక్కటి ఉదాహరణ. వాటర్ హీటర్‌తో నీళ్ల కాచుకునేందుకు సిద్దమైన ఓ వ్యక్తి సెల్ ఫోన్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటన ఖమ్మంనగరంలో చోటు చేసుకుంది. కాల్వడ్డు ప్రాంతానికి చెందిన దోనపూడి మహేష్‌బాబు



(40) తొమ్మిది సంవత్సరాలుగా కొబ్బరికాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి తన ఇంట్లో ఉన్న కుక్కపిల్లకు స్నానం చేయించే క్రమంలో వేడినీళ్ల కాక పెట్టేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో వాటర్ హీటర్‌తో నీళ్ల కాచుకునేందుకు బకెట్లో నీళ్ల పెట్టి వాటర్ హీటర్ పెట్టేందుకు యత్నించాడు. సరిగ్గా ఇదే సమయంలో అతని ఫోన్ మోగింది. దీంతో సెల్‌ఫోన్ చెవిలో పెట్టుకొని వాటర్ హిటర్ స్విచ్ ఆన్ చేసి దానిని బకెట్లో పెట్టకుండా ఏమరుపాటుగా చంకలో పెట్టుకున్నాడు. దీంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై కిందపడి విలవిల్లాడాడు. ఎంత ప్రయత్నించినా ప్రాణాలు దక్కలే తన తండ్రికి కరెంట్ షాక్ కొట్టిన విషయాన్ని గమనించిన కూతురు వెంటనే బయటికి వచ్చి చుట్టుపక్కల వారికి సమాచారం అందించింది.

దీంతో స్పందించిన స్థానికులు అతడిని రక్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. సీపీఆర్‌తో పాటు కాళ్లు, చేతులు రుద్ది ప్రాణాలు కాపాడేందుకు శ్రమించారు. ఆ తర్వాత హాస్పిటల్‌కు తీసుకువెళ్లతుండగానే మహేష్ ఊపిరి కోల్పోయాడు.

అనూహ్యంగా జరిగిన ప్రమాదంలో మహేష్ ప్రాణాలు కోల్పోవడంతో భార్య దుర్గాదేవి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. కేవలం సెల్‌ఫోన్ కారణంగా ప్రమాదం చోటు చేసుకుని మహేష్ తన నిండు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనతో స్థానికులు నిర్ఘాంతపోయారు.

## నేరాలు-దారుణాలు





## ఆరు ఇసుకలారీలు పట్టివేత

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:**

మండలంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి సోమవారం వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఆసమయంలో ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ఆరు ఇసుక లారీలను ఆయన పట్టుకొని కేసు నమోదు చేశారు. మైనింగ్ అధికారులకు అప్పగించారు.

# రూ.30కోట్లతో ఖమ్మం ఖిల్లాకు రూప్ వే

## పర్యాటక రంగ అభివృద్ధికి ఎన్ని నిధులైన ఇస్తాము

## భద్రాద్రికి రైల్వేలైన్‌తో పాటు హైవే, వస్తోంది

## పర్యాటక అభివృద్ధితో ఉపాధి అవకాశాలు

## మీడియాతో డిప్యూటీ సీఎం, మంత్రులు తుమ్మల, జూపల్లి

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

ఖమ్మం జిల్లాలో పర్యాటక అభివృద్ధిని అగ్రగామిగా నిలిపేందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని, రాష్ట్రాన్ని పర్యాటక ప్రపంచ పటంలో నిలవాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా పర్యాటక అభివృద్ధి కోసం రాష్ట్ర వ్యవసాయశాఖ సహకార శాఖల మంత్రి ఖమ్మం శాసన సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఖమ్మం ఖిల్లాపై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డిప్యూటీ సీఎంతో పాటు రాష్ట్ర పర్యాటక శాఖ ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విక్రమార్క మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లాకు 30కోట్ల రూపాయలతో రూప్‌వే మంత్రి తుమ్మల అడిగారని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి సూచన మేరకు అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. కొన్ని నెలల్లోనే రూప్‌వే పూర్తి అవుతుందని ఆయన అన్నారు.

**- ప్రజా ప్రతినిధులే పర్యాటక రంగ అంబాసిడర్లు**

పర్యాటక రంగ అభివృద్ధికి మంత్రుల నుంచి ఎమ్మెల్యేలు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల వరకు అంతా బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని భట్టి సూచించారు. ఈ విధంగా చేయాలని పర్యాటక శాఖ మంత్రి కోరినట్లు ఆయన చెప్పారు. నెలలో ఒక రోజు ఏ ప్రాంతానికి చెందిన మంత్రులు ముఖ్యమంత్రితో సహా ఆయా ప్రాంత పర్యాటక కేంద్రాల్లో ఒక రోజు బస చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు కోరిక మేరకు తాము ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. గోల్కొండ కోట నుంచి ఖమ్మం కోట వరకు అభివృద్ధి జరగాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పర్యాటకులను ఆకర్షించేందుకు అవసరమైన అన్ని హంగులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఎకో టూరిజంను అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు.

**- ప్రత్యేక ప్రణాళికతో టూరిజం అభివృద్ధి - మంత్రి జూపల్లి -**

రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లుతున్నామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. ఖమ్మం జిల్లా పై ప్రత్యేక దృష్టి సారించి నేలకొండపల్లి, పాలేరు నుండి పర్ణశాల, పాపికొండల వరకు అన్ని పర్యాటక కేంద్రాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని అన్నారు. ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క సహకారంతో పర్యాటక కేంద్రాల్లో పర్యాటకులు అవసరమైతే అక్కడ ఉండేందుకు అవసరమైన వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. ఖమ్మం ఖిల్లాకు రూ.30కోట్లతో రోప్‌వే నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. 2000 సంవత్సరాలకు పూర్వం నెలకొండపల్లిలో నిర్మించిన ఆసియాలోనే అతి పెద్దదైన బౌద్ధస్థూపాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రపంచంలోని బౌద్ధులను ఆకర్షించే విధంగా చేస్తామన్నారు. నేలకొండపల్లి భక్తరామాదసు జన్మస్థలం కావడం, ఆయన నడయాడిన ఆయన నివాసంలోకి తాను ఈ రోజు అడుగుపెట్టడం తనకు అదృష్టంగా భావిస్తున్నానని జూపల్లి పేర్కొన్నారు. పర్యాటక కేంద్రాల అభివృద్ధికి ఆయా పర్యాటక కేంద్రాల్లో ఒక రోజు ఉద్యోగులు, ఒక రోజు విద్యార్థులు, ఒకరోజు ప్రజా ప్రతినిధులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేకించి ఆయా కేంద్రాలను సందర్శించాలని ఆయా ప్రదేశాల్లో నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలు వారిని ఆనందింప చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని మంత్రి అన్నారు.

**- భద్రాద్రికి కొత్తగా జాతీయ రహదారి రైల్వేలైన్ వస్తోంది - మంత్రి తుమ్మల**

ఖమ్మం జిల్లా పర్యాటక రంగానికి ఒక పెద్ద కేంద్రం అనే విషయాన్ని ప్రపంచానికి తెలియజేసేలా పర్యాటక అభివృద్ధి జరగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం ఖిల్లా చరిత్ర దాని గొప్పతనం దాదాపు 1000 సంవత్సరాలకు పూర్వం ఎంతో మంది రాజులు ఈ కోటను నిర్మించిన గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కోటలో రెడ్డి రాజులు, కాకతీయులు, ముస్లిం రాజులు పరిపాలన సాగించారని తుమ్మల తెలిపారు. ఎంతో చారిత్రాత్మక నేపథ్యం కలిగిన ఇంత పెద్ద కోటను అద్భుతమైన పర్యాటక, కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఒక కిలోమీటర్ మేర రూప్‌వే నిర్మించాలని, అవసరమైన అన్ని హంగులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదే విధంగా నేలకొండపల్లిలోని బౌద్ధస్థూపం ఆసియా ఖండంలోనే అతి పెద్ద స్థూపంగా చరిత్రకారులు చెబుతున్నారని అన్నారు. దాని అభివృద్ధి కోసం తాను గతంలో ఎమ్మెల్యేగా రహదారుల ఏర్పాటుతో పాటు బాల సముద్రంలో బోట్లు ఏర్పాటు వంటివి చేశానని చెప్పారు. ఇక డిప్యూటీ సీఎంకు ఏకో టూరిజం ఇష్టమని ఖమ్మానికి అనుకొని వెలుగుమట్లలో 500 ఎకరాల్లో సువిశాలమైన పార్కు ఏర్పాటు చేశామని దాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. దక్షిణ అయోధ్యగా పేరు గాంచిన భద్రాచలం సీతారామ ఆలయం ప్రాంతంలో దేశం నలుమూలల నుంచి భక్తులు, పర్యాటకుల తాకిడి ఇక పెరగనుందని ఆయన అన్నారు. మల్కాజ్‌గిరి నుంచి రైల్వే లైన్ భద్రాచలం మీదుగా పాండురంగాపురం వరకు వస్తుందని దాని వల్ల రైల్వే కనెక్టివిటీతో భక్తుల రద్దీ పెరుగుతుందన్నారు. అదే విధంగా హైద్రాబాదు నుంచి తొర్రూరు మహబూబాబాద్ ఇల్లందు మీదుగా ఒక జాతీయ రహదారి వస్తుందని దీంతో భద్రాద్రికి ఇటు జాతీయ రహదారి, అటు రైల్వేలైన్ వాటితో పాటుగా కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు అయితే ఎయిర్‌లైన్ కూడా కనెక్ట్ అయితే అద్భుతమైన పర్యాటక కేంద్రంగా గొప్ప పుణ్యక్షేత్రంగా రూపుదిద్దుకుంటుందని ఆయన అన్నారు. పర్యాటక శాఖ మంత్రి డిప్యూటీ సీఎం ఖమ్మం జిల్లాలోని పాలేరు నుంచి ఖమ్మం అక్కడ నుండి వైరా, వైరా నుండి పాల్వంచ కిన్నెర సాని అక్కడ నుంచి భద్రాచలం సందర్శించే కార్యక్రమంలో భాగంగా ఖమ్మం వచ్చారు.

ఖిల్లాపై జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, నగర మేయర్ పి.నీరజ, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, మార్కెటింగ్ అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఖిల్లా ప్రాంత కార్పొరేటర్ షౌకత్ అలీ, నాయకులు మిక్కిలినేని నరేంద్ర, గౌస్ తదితరులు పాల్గొన్నారు.




# మోతేగడ్డను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయండి

**-మంత్రి జూపల్లికు వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే పాయం**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండల పరిధి మోతె గ్రామంలోని గోదావరి నది ఒడ్డున వీరభద్రుని దేవాలయం ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని, అందుకు నిధులు మంజూరు చేయాలని సోమవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. గోదావరి నది ఒడ్డున గుట్టమీద ఉన్న 1500 సంవత్సరాల క్రితం కాలంనాటి కాకతీయ రాజులు నిర్మించిన అతిపురాతన దేవాలయం భద్రకాళి సమేత వీరభద్రుడి దేవాలయం పర్యాటక అభివృద్ధి



కోసం నిధులు విడుదల చేయాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. గోదావరి మధ్యలో ఒక గుట్టపై ప్రకృతి అందాలను భక్తులు తిలకిస్తూ వీరభద్రుని దర్శనం కోసం వస్తుంటారని, చుట్టూ నీరు మధ్యలో గుట్ట ఆ గుట్ట మీద దేవాలయం మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో శని, ఆదివారాలలో నిత్యం జీవితంలో ప్రశాంతత కొరకు భక్తులు వచ్చి కొంతసేపు గడిచి వెళ్తుంటారని అన్నారు. అంతేకాకుండా కార్తీక మాసంలో పినపాక నియోజకవర్గం, భద్రాచలం నియోజకవర్గం, మరో పక్క ఛత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో వచ్చి పూజలు చేసి వెళ్తూ ఉంటారని, గతంలో దీనికి పుష్కర్‌ఘాట్ (వీవీపీ) పేరు కూడా నామకరణం చేయడం జరిగిందన్నారు. ఇలాంటి చరిత్ర కలిగిన దేవాలయంకు సౌకర్యార్థం కాలేజీలు, గోదావరి దాటి వెళ్ళేందుకు నిత్యం బోటు సౌకర్యం, పలు షాపులు నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిధులు మంజూరు చేసి పినపాక ప్రజలకే కాకుండా భద్రాచలం నియోజకవర్గం, జిల్లా ప్రజలు, ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా వీక్షించేలా అందమైన సుందరంగా తీర్చిదిద్దే విధంగా నిధుల మంజూరు చేయాలని కోరారు.

## ప్రముఖ వైద్యుడు జీ.వీ.వీ.సుదర్శన్‌రావుకు మాతృవియోగం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జయభారతి ఆసుపత్రిని స్థాపించి అనేక సంవత్సరాలుగా వైద్యసేవలు అందిస్తున్న డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు మాతృమూర్తి గూడూరి సీతారాము (76) సోమవారం ఉదయం 11 గంటలకు మరణించారు. గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచారు.సీతారామమ్మ భౌతికకాయాన్ని ఆసుపత్రి ప్రాంగణం వద్ద ఉంచగా పట్టణ వైద్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు నియోజకవర్గం ప్రజలు సందర్శించి నివాళులు అర్పించారు. డా.జీ.వీ.వీ.సుదర్శన్‌రావు, డా.జయభారతి దంపతులను పరామర్శించి తమ సంతాప సానుభూతిని వ్యక్తపరిచారు. అంత్యక్రియలు మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం అవ్వగా కుటుంబసభ్యులు కన్నీటిపర్యంతమై వీడ్కోలు పలికారు. పలువురు కుటుంబసభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 89వ ఆవిర్భావ వేడుకలు సోమవారం భద్రాచలం పట్టణంలో ఘనంగా జరిగాయి. ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకుడు, న్యాయవాది సాధనపల్లి సతీష్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ .. ఏఐఎస్ఎఫ్ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. రానున్న కాలంలో విద్యారంగ సమస్యల పట్ల ఏఐఎస్ఎఫ్ ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కిరేణి అశోక్‌కుమార్, కంభంమెట్టు శ్రీనివాస్, కవిటపూ మహేష్, సీతారామరాజు, విద్యార్థులు సురేష్, రాజు, భరత్,కుమార్, సంధ్య, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ విద్యార్థి మృతిపట్ల సంతాపం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కుంజా దీపక్ అనే విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని దుమ్ముగూడెం మండల ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక గౌరవ అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా మృతిచెందిన విద్యార్థి కుంజా దీపక్ కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల బాధ్యతారాహిత్యంతో పాటు విద్యార్థులు కూడా కనీస ఆలోచన లేకుండా బయటకు వెళ్ళడం, తమ ప్రాణాల మీదకు తెచ్చుకోవడం, నిండు నిరేళ్ళ జీవితం ఇలా అర్థాంతరంగా ముగిసిపోయి తల్లిదండ్రులకు తీరని క్షోభ దుఃఖాన్ని మిగిల్చారని, దీనిపై అధికారులు సమగ్ర విచారణ జరిపించడమే కాదు .. విద్యార్థుల పాఠ్యాంశాల్లో బోధనలో భాగంగా చేర్చాలని అనేక ఉదాహరణలను వివరిస్తూ విద్యార్థులను అప్రమత్తం, విద్యార్థులలో చైత్యం తీసుకురావాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆ కుటుంబాన్ని ఐటిడిఏ ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పంచాయతీ కార్మికుల శ్రమ దోచుకుంటున్న ప్రభుత్వం

**-పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి**

**-సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల సమ్మె**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికుల శ్రమను ప్రభుత్వం దోచుకుంటుందని చాలీచాలని వేతనాలు ఇస్తూ వారిని చిన్నచూపు చూస్తుందని సీఐటీయూ జిల్లా కోశాధికారి పద్మ విమర్శించారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టారు. దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సమ్మె శిబిరాన్ని ప్రారంభించి పద్మ మాట్లాడుతూ .. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న 5,6 నెలల జీతాలు వెంటనే చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో స్వచ్ఛదనం - పచ్చదనం పరిశుభ్రంగా ఉన్నాయంటే గ్రామ కార్మికుల శ్రమ ఎంతో కీలకమని, 9 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని, యేండ్ల తరబడి వేతనాలను పెండింగ్‌లో పెట్టారని ఆమె దుయ్యబట్టారు. గ్రామపంచాయతీలో అర్హులైన కార్మికులకు కార్యదర్శులుగా నియమించాలని వారికి రూ.26వేలు చెల్లించి, పీఆర్సీ పరిధిలోని వారికి తీసుకుని రావాలని, జీవో 51ను సవరించి, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికుల కుటుంబానికి రూ.10లక్షలు చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో నిరవధిక సమ్మె దిగుతామని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎంపీవో రామకృష్ణకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి నరేష్, కన్నయ్య, వెంకటేష్, భవాని, రేవతి, జానకి, కారం వెంకటేష్, ప్రసాద్, నగేష్, జంపన్న, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వం భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాండురంగాపురం నుంచి మల్కానగిరి ఒరిస్సా రాష్ట్రం వరకు సుమారు 173.63 కిలోమీటర్ల మేర కొత్త రైల్వేలైన్‌ను సుమారు రూ.4150కోట్లతో ఆమోదం తెలిపినందుకు బీజేపీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలం పాండురంగాపురం రైల్వే స్టేషన్ వద్ద జిల్లా బీజేపీ నాయకుడు నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మారుమూల గిరిజన రాయగడ మల్కానగిరి జిల్లాల వరకు రైల్వేలైన్ వల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల గిరిజన ప్రాంతాలు పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వేలైన్ కోసం జిల్లా ప్రజలు అనేక రోజుల నుంచి ఎదురుచూస్తున్నారని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం ఏకంగా సారపాక, భద్రాచలం మీదుగా మల్కానగిరి వరకు రైల్వేలైన్ మంజూరు చేసి జిల్లా ప్రజల మనస్సు దోచుకుందని అన్నారు. దీని ద్వారా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని భద్రాద్రి జిల్లా పట్ల తెలంగాణ రాష్ట్రం పట్ల చాటుకుందని అన్నారు. రైల్వేలైన్ ద్వారా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంకు పెద్ద ఎత్తున రోడ్ కనెక్టివిటీ రైల్వే కనెక్టివిటీ, ఎయిర్ కనెక్టివిటీ, వాటర్ కనెక్టివిటీ కోసం లక్షల కోట్ల నిధులు కేటాయించి మౌళిక సదుపాయాలు మెరుగు పరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటరెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, నిడదవోలు నాగబాబు, గుగులోత్ బాలునాయక్, మధుసూదన్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు బీరక సాయిశ్రీను, పాల్వంచ రూరల్ అధ్యక్షుడు పొల్లోజు క్రాంతిచారి, మణుగూరు పట్టణ అధ్యక్షుడు లింగంపల్లి రమేష్, మణుగూరు రూరల్ అధ్యక్షుడు కుంజా రామకృష్ణ, ఓబీసీ నాయకులు గంధం నాగేంద్రప్రసాద్, నర్సదాసు రవిపటేల్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



రోడ్డు ప్రమాదంలో గాయపడిన చర్ల మండలం మేడువాయి ఎస్సీ కాలనీలకు చెందిన గద్దల లక్ష్మీనే వృద్ధురాలికి బూర్గంపహాడ్ అంబేద్కర్ యూత్ సభ్యులు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. భవిష్యత్తులో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయటానికి మా వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తోకల మోహన్‌రావు, కేసుపాక సీతారాంబాబు, కేసుపాక క్రాంతికుమార్‌తో పాటు కేసుపాక రామకృష్ణ, తోకల దుర్గాప్రసాద్, పొట్టపింజర ప్రకాష్, కనుకు శ్రీనివాస్, బొక్క రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రజావాణిలో సీపీఎం ధరఖాస్తులు

బోనకల్, ఆగస్టు 12, ప్రభాతవార్త :



బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన ప్రజావాణిలో సీపీఎం నాయకులు ప్రజా సమస్యలపై వినతిపత్రాలను సమర్పించారు. ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలనలో 6గ్యారంటీలపై ప్రజల నుండి అదికారులు ధరఖాస్తులు స్వీకరించారు. అందులో గృహజ్యోతి పథకం కింద 200ల యూనిట్లలోపు కరెంటు వాడుకున్న వారికి ఉచితం విద్యుత్ వినియోగదారులు ప్రజాపాలన ధరఖాస్తులు గృహజ్యోతి పథకం వద్ద టిక్ మార్కు కొట్టినను కొంత మంది పేర్లు కంప్యూటర్‌లో టిక్ మార్కు నమోదు కాకపోవటం వలన వారికి విద్యుత్ బిల్లులు వస్తున్నాయి. వారిని ఆ బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ వారు ఒత్తిడి చేస్తున్నారు. అర్హత ఉన్న వారికి జీరో బిల్లు వచ్చే విధంగా చూడాలని ఒక దరఖాస్తుని సమర్పించారు. అలాగే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకున్నను పాసు బుక్కు రద్దు కాలేదని, కన్వర్షన్ అయిన భూముల పాసుబుక్స్ వెంటనే రద్దు చేయాలని మరో వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గుగులోత్ పంతు, తెల్లాకుల శ్రీనివాస్, శాఖసభ్యులు ఉప్పర శ్రీను, గద్దె రామారావు తదతరులు పాల్గొన్నారు.

## డెత్ క్లైయిమ్ రూ. 50వేలు చెక్కు అందజేత

ఎర్రుపాలెం, ఆగస్టు 12, ప్రభాతవార్త :



డీసీసీబీ బ్యాంక్ నందు అనుమోలుఎ సాంబశివరావు, సొసైటీ చైర్మన్ అయ్యవారిగూడెం, గుంటుపల్లి, గోపవరం గ్రామమునకు చెందిన సంఘ సభ్యులైన మండదపు సూర్యనారాయణ డెత్ క్లైయిమ్ రూ. 50వేలు చెక్కు వారి బార్య రమాదేవికి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దివ్య, అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, డైరెక్టర్, సీఈవో మోహన్‌రావు, సొసైటీ సిబ్బంది మురళి, రమణరెడ్డి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత సమాజంలో అందరూ భాగస్వాములు కావాలి

మధిరరూరల్, ఆగస్టు, 12, ప్రభాతవార్త:



గంజాయి రహిత సమాజంలో అందరూ భాగస్వాము లు కావాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ పిలుపు నిచ్చారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామకమిటీ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ బ్యానర్స్, పోస్టర్లతో డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాల రహిత అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు ఇప్పుడిప్పుడే అలవాటుపడుతున్న యువతను సమాజం నుంచి వెలివేయకుండా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ఖమ్మంజిల్లాలో మాదక ద్రవ్యాల డి అడిక్షన్ కేంద్రం ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేసి చట్టాలను కఠినంగా అమలుచేయాలని కోరారు. అరాచకత్వానికి నాంది పలుకుతున్న డ్రగ్స్‌ను యువత నుంచి దూరం చేయాలని, డ్రగ్స్ లేని సమాజాన్ని రూపొందించడానికి మరింత కృషి చేయాలన్నారు. పల్లెల్లోకి ప్రవేశించిన గంజాయి, డ్రగ్స్ మహామ్మారిని కూకటివేళ్లతో పెకిలించాలని కోరారు. ఇందుకోసం డీవైఎఫ్ఐ బాధ్యత తీసుకొని ప్రతి గ్రామంలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటుచేస్తున్నామని, మత్తులేని సమాజాన్ని నిర్మించే ఈ కృషిలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి మురళీ, పగిడిపల్లి ధర్మా, శివ, తిరుమలరావు, సాయికుమార్, గణేష్, వినోద్, లోకేష్, రాజేష్, స్వరాజ్, సురేష్‌బాబు, చైతన్య, గోపాల్ పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

### ఇంటింటికి జ్వరాల సర్వే చేసిన ఆరోగ్యసిబ్బంది

మధిరరూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:



డెంగ్యూ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని దెందుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఖమ్మంపాడు ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు, పారా మెడికల్ బృందం కలిసి ఇంటింటికి తిరుగుతూ ఆరోగ్య రక్షణపై అవగాహన పరుస్తూ ఎవరికైనా జ్వరాలు ఉంటే రక్తపరీక్షలు చేసి పీహెచ్‌సీకి పంపుతామన్నారు. అంగన్‌వాడీ కేంద్ర విజిట్ చేసి పిల్లలు ఆరోగ్య పరిస్థితి గమనించి అంగన్‌వాడీ టీచర్ మువ్వా పద్మజా ద్వారా సంపూర్ణ సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం నాగమణి, పంచాయతీ సెక్రటరీ పవన్, సిబ్బంది సైదులు, జక్రయ్య, ఆశ, నాగూర్‌బీ పాల్గొన్నారు.

## సీపీజెట్‌లో మధిర డిగ్రీ కళాశాల విద్యార్ధుల ప్రతిభ

మధిరరూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:




మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఇటీవల డిగ్రీ పూర్తిచేసుకున్న ఇద్దరు విద్యార్థులు సీపీజెట్‌లో ప్రతిభ కనపర్చారు. కళాశాలకు చెందిన బి.సతీష్ ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన సీపీజెట్ ఎంట్రెన్స్ నందు ఎంఏ అర్థశాస్త్రంలో 207వ ర్యాంకు, ఎం.సుధీర్ ఎంఏ అర్థశాస్త్రంలో 1808ర్యాంకులతో పీజీ సీట్లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జి.అరుణ, అధ్యాపకులు రవీంద్రారెడ్డి, డాక్టర్ ఇందిర, డాక్టర్ సుజాత, అఫ్రోజ్, శ్రీనివాసరావు, నాగరాణి, అనిత, మాధురి, వెంకటలక్ష్మి అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ముదిగొండ ఆగష్టు 12, ప్రభాతవార్త :



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మరికంటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల పెద్దప్పిరెడ్డి అన్నారు. సోమవారం బాణాపురం గ్రామానికి చెందిన జి.వెంకటేశ్వర్లుకు అనారోగ్య కారాణాల రీత్య హాస్పిటల్ లో చికిత్స పొందాడు ఈ మేరకు బిల్లులతో సహా సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి మంజూరైన రు.37500 చెక్కును బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆవుల లక్ష్మారమారెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఉన్నం పూర్ణచంద్రరావు, నాయకులు మరికంటి బాబు, గుండాల వెంకటప్పయ్య, చట్టు నగేష్, చట్టు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చెక్కులను పంపిణీ చేసిన డీసీసీబీ చైర్మన్

మధిరరూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:



ఖమ్మంపాడు సొసైటీ పరిధిలో వందమంది రైతులకు రుణమాఫీ చెక్కులను డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు సోమవారం పంపిణీ చేశారు. స్థానిక డీసీసీబీలో వందమంది రైతులకు సంబంధించి రూ.57,52,893లను చైర్మన్ అందజేశారు. ఖమ్మంపాడు సొసైటీ సెక్రటరీ యర్రం శ్రీనివాసరెడ్డి, డీసీసీబీ బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




## గంజాయి రహిత సమాజంకై బాగస్వాములు కండి

### -డివైఎఫ్ఐ యాంటీడ్రగ్స్‌కమిటీ ఏర్పాటు

మధిర,ఆగస్టు12ప్రభాతవార్త




గ్రామస్థాయి నుండి పట్టణాలలోని వీధివిధిలో మాదకద్రవ్య వ్యతిరేకనియంత్రణ కమిటీలను ఏర్పాటుచేసి తద్వారా సమాజంలో అన్ని వర్గాల ప్రజలను బాగస్వామలును చేసేందుకు ముందడుగువేస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాలప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో డ్రగ్స్‌రహిత సమాజంపై అవగాహన ర్యాలీని ప్రచారాన్ని నిర్వహించారు. సమాజంలో ఇప్పుడిప్పుడే వేళ్ళూనురుకు పోతున్న మాదకద్రవ్యాల వినియోగంలో యువతను దూరం చేసేందుకు తమవంతు బాద్యతను నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో బాగంగా చట్టాలను కఠినంగా అమలుచేయడంతో పాటు డీఅడిక్షన్ కేంద్రాలను ఏర్పాటుచేయాలని డిమండ్‌చేసారు. ఈకార్యక్రమంలో వాడపల్లిమురళి, పగిడిపల్లిధర్మ, శివ, తిరుమలరావు, గణేష్, వినోద్, లోకేష్, రాజేష్, స్వరాజ్, సురేష్‌బాబు, చైతన్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎఐఎస్ఎఫ్89అవిర్భావదినోత్సవం

మధిర,ఆగస్టు12ప్రభాతవార్త



స్వాతంత్ర్యపోరాటంలో విద్యార్థులను జాగృతం చేసిన ఘనమైన చరిత్ర ఎఐఎస్ఎఫ్ విద్యార్థిసంఘానిదని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు మడుపల్లిలక్ష్మన్ అన్నారు. సంఘం 89వ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణపరిధిలోని పాలిటెక్నిక్,ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రాంతంలో పతాకావిష్కరణల్లో ఆయన పాల్గొన్నారు. 1936 ఆగస్టు12న లక్నోనగరంలో భగత్‌సింగ్ ,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వంటి త్యాగధనుల ఆశయసాధనలో విద్యార్థులను యువతను ఐక్యం చేయడంకోసం ఈసంఘం ఆవిర్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు క్రాంతి,రమేష్, వెంకటేష్, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## చోరికేసులో నిందితుని అరెస్ట్

మధిర,ఆగస్టు12ప్రభాతవార్త

ఇటీవలి పట్టణంలోని కృష్ణాబార్ ప్రాంతంలోని ఓబడ్డీకొట్టులో చోరికి పాల్పడినట్లు షేక్‌సకీనా అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదుమేరకు దర్యాప్తు చేసిన టౌన్ ఎస్ఐ ఎన్.సంధ్య నిందితున్ని సోమవారం అదుపులోకి తీసుకున్నారు. పాత నేరస్తుడుగా ఉన్న జిలుగుమాడు గ్రామానికి చెందిన మందారామకృష్ణ ఈచోరికి పాల్పడినట్లుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు ఆమె తెలిపారు. నిందితున్ని కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ తెలిపారు.

# పైత్యం ఎక్కువై ఇలా చేస్తున్నారా...

## - మంత్రుల పర్యటన అంటే ఇంత నిర్లక్ష్యమా

## - టూరిజం శాఖ ఇంచార్జి డిప్యూటీ సీఎం ఫైర్

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:

ప్రభుత్వ పనులు, పథకాలంటే అలసత్వం ఎందుకు వహిస్తున్నారు.. మీకు పైత్యం ఎక్కువై ఇలా చేస్తున్నారా అంటూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులపై మండిపడ్డారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని టూరిజం హోటల్ నిర్మాణ పనులను సందర్శించిన సమయంలో టూరిజం శాఖ



ఇంచార్జి ఎండీ విజయ్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రుల పర్యటన అని తెలిసినా కూడా సకాలంలోస్పందించకపోవడం, హోటల్ నిర్మాణానికి సంబంధించిన వివరాలు తెలపకపోవడం, సమగ్ర నివేదికలు చూపకపోవడంతో మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాల పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ అందరి ముందు మందలించారు. ఇల్లెందు క్రాస్‌రోడ్‌లోని బడ్జెట్ హోటల్, కన్వెన్షన్ హాల్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ, సింగరేణి అధికారులతో కలిసి వారు పరిశీలించారు. టూరిజం ఎండీ పనితీరుపై మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరు మంత్రులు పర్యటనకు వస్తే కనీస ఏర్పాట్లు చేయాలనే బుద్ధి లేదా అంటూ టూరిజంశాఖ ఎండీపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిజం శాఖా మంత్రిజూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కల నాయకత్వంలో ఖచ్చితంగా ఈ ప్రాంతం కొత్తరూపును సంతరించుకోనుందన్నారు. ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది. మూడు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. సీఎం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు.

# అంజుమన్ వెల్ఫేర సొసైటీ నూతన కమిటీ ఏర్పాటు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:

రాష్ట్ర ముస్లీం మైనార్టీ నాయకులు నయీంఖురేషి ఆధ్వర్యంలో అజుమన్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా మైనార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నయీంఖురేషి మాట్లాడుతూ... సొసైటీ నూతనంగా ఎన్నికైన అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ



కమిటీ సభ్యులు రానున్న రోజుల్లో కమ్యూనిటీలోని ప్రజలందరి కోసమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై పాటుపడాలని అన్నారు. పాత కమిటీలోని సభ్యులు, నూతన కమిటీలోకి వచ్చిన సభ్యులంతా మైనార్టీల కోసం కృషి చేయాలన్నారు. నూతన కమిటీ అద్యక్షులుగా అమీర్ ఖాద్రి, ప్రధాన కార్యదర్శిగా ఎండీ అంకుష్, కోశాదికారిగా సయ్యద్ తాజుద్దీన్, ఉపాధ్యక్షులుగా ఎండీ కమర్, గౌరవ అధ్యక్షులుగా రంజాన్‌కాన్ తదితరులను ఎన్నుకున్నారు.

## చలమల స్మృతివనం పనులను పరిశీలించిన ఎఫ్‌డీవో

చంద్రుగొండ, ఆగస్టు 12 - ప్రభాతవార్త:

చంద్రుగొండ రేంజ్ పరిధిలోని చలమల శ్రీనివాసరావు స్మృతివన పనులను సోమవారం భద్రాద్రి కొత్తగూడెం ఎఫ్‌డీవో కోటేశ్వరరావు పరిశీలించారు. పోకలగూడెం బీట్ పరిధిలోని రావికంపాడు సెక్షన్ పరిధిలోని 25 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ పనులను సందర్శించారు. చలమల స్మృతి వనంలో మొక్కలు నాటే కార్యక్రమానికి చంద్రుగొండ మండలంలోని అన్ని శాకల అధికారులు, ప్రజా ప్రతినిదులు హాజరుకావాలన్నారు. అటవీ ప్రాంతాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అక్రమంగా పోడు నరికితే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనతో పాటు చంద్రుగొండ రేంజ్ అధికారి ఎల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి గురైన బడ్జెట్ హోటల్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చే వరకు విశ్రమించను

## - అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు మంజూరు చేయాలి

## - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:

భద్రాచలం పుణ్యక్షేత్రం, కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని సందర్శించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే వారికి, జిల్లాప్రజలకు కార్పోరేట్ స్థాయి సౌకర్యాలతో ప్రభుత్వ ఆధ్వర్యంలో బడ్జెట్ హోటల్ (హరిత హోటల్) నిర్మించాలన్న నా ఆలోచనే ఇల్లెందు క్రాస్‌రోడ్‌లో సిదనదమవుతున్న బడ్జెట్ హోటల్ అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



సాంబశివరావు అన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డిలతో కలిసి సోమవారం పాల్వంచ కిన్నెరసాని పర్యాటక కేంద్రాన్ని, ఇల్లెందు క్రాస్‌రోడ్డులోని బడ్జెట్ హోటల్‌ను సోమవారం ఆయన సందర్శించారు. ఎమ్మెల్యేగా అప్పటి పర్యాటకశాఖా మంత్రితో సంప్రదింపులు జరిపిన ప్రతిపాదించిన ఫలితంగా గత యూపీఏ ప్రభుత్వ బడ్జెట్ హోటల్‌ను మంజూరు చేసిందని, మంజూరైన బడ్జెట్ హోటల్ తాజా, మాజీ పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు అందుబాటులోకి రాలేదని అన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించిన నిర్మాణాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. తాను మంజూరు చేయించిన హోటల్‌ను అందుబాటులోకి తేవాలన్న లక్షయంతో ప్రభుత్వంపై ఒత్తిడి చేసిన ఫలితంగా ఇటీవల మంజూరైన రూ.5 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. అదే విధంగా కిన్నెరసానిలో అద్దాల మేడ వరకు అసంపూర్తిగా ఉన్నసీసీ రోడునడ నిర్మాణం చేపట్టాలని, ప్రాజెక్టుకు రిటైనింగ్ వాల్, 500 ఎకరాల్లో జులాజికల్ పార్కు, నదిపై సస్పెన్షన్ వంతెన, ఐలాండ్‌ను ఆహ్లాదంగా కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, పూర్ణచందర్‌రావు, సాయిబాబు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు మారుపేరు వట్టికొండ సురేష్‌బాబు

## - సంతాపసభలో ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎన్‌కే నగర్ గ్రామంలోని కమ్మ సత్రంలో సీనియర్ న్యాయవాది పట్టణ ప్రముఖుడు వట్టికొండ సురేష్‌బాబు సంతాపసభ నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... న్యాయవాద వృత్తిని ఎంచుకొని అన్యాయానికి గురవుతున్న పేదల పక్షం వహించి వారికి న్యాయం జరిగే వరకు పోరాడారని, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అద్యక్షులుగా, కొత్తగూడెం క్లబ్ కార్యదర్శిగా, కమ్మ సేవా సమితి అధ్యక్షులుగా విశేష సేవలు అందించారని, నేటితరం న్యాయవాదులకు ఆదర్శమని ఆయన అడుగు జాడల్లో ప్రజా సేవలకు అంకితం కావాలన్నారు. తుదిశ్వాస వరకు ప్రజాసేవకు అంకితమయ్యారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, దుర్గారాశి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, రమేష్‌బాబు, తుళ్లూరు బ్రహ్మయ్య, రామనాథం, కోనేరు పూర్ణ, బిక్కసాని నాగేశ్వరరావు, మాధవరావు, వర్ధన్‌రావు, ప్రసాద్, శ్యాం, కోటేశ్వరరావు, యూసుఫ్ పాల్గొన్నారు.






# విజృంభిస్తున్న విషజ్వరాలు

## - పట్టించుకోని అధికారులు

## - బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీనాయక్

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఇటీవల వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసి తగ్గడంతో వాతావరణంలో మార్పులు సంభవించి గ్రామాలు, పారిశుధ్యం పేరుకుపోవడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీనాయక్ ఆరోపించారు. గ్రామంలో రోగాల బారినపడిన పలువురిని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... విషజ్వరాల వల్ల ఆస్పత్రుల్లో రోగులు పెరుగుతున్నారని, గ్రామాల్లో పారిశుధ్యం పేరుకుపోయిందని, గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయించాలని, అంతర్గత రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య లోపం వల్ల డెంగీ, మలేరియా, జ్వరాలు విస్తరించడంతో ఆస్పత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయి. డెంగీ, మలేరియా జ్వరాలతో గ్రామీణ ప్రాంత ప్రజలు



వణికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనేక మంది ప్రజలు దగ్గు, జలుబుతో పాటు ఇతర లక్షణాలతో ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇదే అదునుగా చూసుకొని ప్రైవేట్ హాస్పిటల్ వైద్యులు భారీ మొత్తంలో దండుకుంటున్నారని ఆరోపించారు. జిల్లాలో ఈ కేసులు సాధారణం కంటే 10 శాతం ఎక్కువగానే నమోదవుతున్నాయి. ఇప్పటికే మండలంలో డెంగీ, మలేరియా కేసులు నమోదయ్యాయి. పీహెచ్‌సీ ఓపీల్లో వందల సంఖ్యల్లో జ్వర పీడితులు ఓపీకి వస్తున్నారు. జిల్లా జనరల్ ఆస్పత్రుల్లో ప్రతీ రోజు వందల సంఖ్యలో ఓపీ పేషెంట్లు వెళ్తున్న జిల్లా ఆస్పత్రిలో కనీస సేవలు, మందులు అందించే పరిస్థితి లేదన్నారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

- గ్రామాల్లో నామమాత్రంగా వైద్య శిబిరాలు

జిల్లాలో విస్తారంగా వర్షాలు కురవడం, వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారని వర్షాకాలం ఆరంభంలోనే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన వైద్యాధికారులు నేటికీ నామ్‌కే వాస్తేగా పల్లెల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని, ఇప్పటికే జిల్లాలో మలేరియా, డెంగీ కేసులు నమోదయ్యాయి. ఇప్పటికైనా గ్రామాల్లో పూర్తిస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన వసరం ఎంతైనా ఉంది. దీనికి తోడు గ్రామపంచాయతీ పాలకమండలి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి వ్యాధుల నియంత్రణకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

- గ్రామాల్లో దోమల మందు పిచికారి చేయాలి....

వర్షాలతో గ్రామాల్లోని సైడ్ కాల్వలు, కుంటల్లో నీరు నిలిచిపోయింది. దీంతో ఆయా ప్రాంతాల్లో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. అధికారులు గ్రామాల్లో దోమల నివారణ మందును పిచికారి చేయాలి. దీంతో పాటు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతీ ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలి. అంతర్గత రోడ్ల నిర్మాణం డ్రైనేజీ వ్యవస్తను మెరుగుపర్చాలి. మండలంలోని 71 గ్రామాలు పూర్తిగా గిరిజన గ్రామాలే అని, ఎక్కువగా ఉన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ అంతంత మాత్రమే అని అన్నారరు. విష జ్వరాల బారిన పడిన వారిని పరామర్శించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

# నేడు శ్రీనివాసరావు స్మృతివనం ప్రారంభం

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 12 - ప్రభాతవార్త:

అటవీ అమరవీరుడు చలమల శ్రీనివాసరావు జ్ఞాపకార్థంగా అమరుడైన అదే నేలపై 16,660 మొక్కలు నాటే అతని ఆత్మకు శాంతి చేకూర్చాలని ఓ చిన్న సంకల్పంతో ఆ మహోన్నత వ్యక్తికి నివాళులర్పిస్తూ శ్రీనివాసరావు స్మృతివనం ప్రారంభ కార్యక్రమం మంగళవారం జరగనుంది. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, అటవీ సంరక్షణాధికారి బీమా నాయక్ (ఐఎఫ్ఎస్), జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్‌లో పాల్గొని ప్రారంభించ నున్నారని, ఈ మేరకు చంద్రుగొండ పట్టణం నుంచి స్మృతి వనం వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం స్మారక స్థూపం, స్మృతివనం ప్రారంభించనున్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**- మరణించిన ఉద్యోగులకు నివాళులు**

**పాల్వంచ టౌన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:** సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా జేఏసీ అధ్యక్షుడు మోహన్ డిమాండ్ చేశారు. పాల్వంచ మండలం విద్యావనరుల కేంద్రంలో సమగ్ర శిక్షలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగులకు ఘన నివాళులర్పించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేనందున, తక్కువ వేతనాలతో పాటు పని తీవ్రత పెరగడం, పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబ పోషణ భారానర్ని మోయలేక నిరాశ, నిస్పృహలకు లోనై గుండెపోటుతో సగటున ప్రతీ నెలకు ఇద్దరు చొప్పున కొన్ని వందల మంది మరణించారన్నారు. గడిచిన నెల రోజుల్లో ఖమ్మం కే.దాసు, రంగారెడ్డిలో టీవీవీఎస్ ప్రసాద్, నారాయణపేట జిల్లా నుంచి వెంకట రాములు, ఆదిలాబాద్ జిల్లా మమతలు గుండెపోటుతో మరణించారన్నారు. క్రమబదీనదకరణ చేయాలని, తక్షణమే బేసిక్ పే అమలు చేయాలని, ఆరోగ్య బీమా 5 లక్షలు, జీవిత బీమా 10 లక్షలు ప్రయోజనం కల్పించాలన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పదంతో పై



సమస్యలు పరిష్కరించని యెడల దశల వారీగా నిరసనలు తెలియజేసి సమ్మెకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చందు భట్టు, గెజిటెడ్ హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు మాధవరావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎంవీఎల్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు సంఘమేశ్వరరావు, పూర్ణచందర్‌రావు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రాంబాబు, రమేష్ రాథోడ్, సమగ్ర శిక్ష నాయకులు అర్జున్, దుర్గ, కిషన్, ప్రవీణ్, ప్రభాకర్, అనిత, తులసి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.




# కెసిఆర్‌ను విమర్శించే అర్హత ఏ మంత్రికి లేదు



**కెసిఆర్ హయాంలోనే 90శాతం ప్రాజెక్టు పనులు పూర్తి**
**పదవులు కాపాడుకునే పనిలో కెసిఆర్**
**సొమ్మొకరిది.. సోకొకరిది అన్నట్టు ఉంది కాంగ్రెస్ వైఖరి**
**సీతారామ ప్రాజెక్టు సృష్టికర్త కెసిఆర్**
**మండల పర్యటనలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా**

**ములకలపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే సీతారామ ప్రాజెక్టు పనులు 90శాతం పూర్తయ్యాయని, కెసిఆర్ విమర్శించే అర్హత ఏ మంత్రికి లేదని నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని తాళ్ళపాయి, ముత్యాలంపాడు బ్రిడ్జిలను మెచ్చా పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అనంతరం ములకలపల్లి పిహెచ్‌సిని సందర్శించి మధ్యాహ్నం 12గంటలైనా వైద్యాధికారి లేకపోవడం నివ్వెరపోయారు. జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు



పడుతున్న క్రమంలో వైద్యులు లేకపోవడం బాధాకరమన్నారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మెచ్చా మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు కెసిఆర్‌కు జీవితాంతం రుణపడి ఉండాలని అన్నారు. 90శాతం పనులు బిఆర్ఎస్‌హయాంలోనే పూర్తయ్యాయని అన్నం తినే నోటితో గడ్డి తినే మాటలు మాట్లాడటం పద్దతికాదన్నారు. సీతారామ ప్రాజెక్ట్ సృష్టికర్త కెసిఆర్ అని పేర్కొన్నారు. ప్రజలను కాపాడే పనిలో లేకపోగా పదవులను కాపాడుకునే పనిలో కాంగ్రెస్ పార్టీ వారు ఉన్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చినహామీలు అమలు చేయలేదని, 8 నెలలు కావస్తున్నా నియోజకవర్గానికి ఒక్క రూపాయి అయినా నిధులు తెచ్చారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సున్నం నాగమణి, మోరంపూడి అప్పారావు, మోహరమణి, శనగపాటి సీతారాములు, కుంజా నాగమణి, తాటి ప్రవీణ్, హనుమంతు, రాజారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులకు స్వాగతం పలికిన కొత్వాల

**పాల్వంచ టౌన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:** పాల్వంచ మండలంలోని పర్యాటక కేంద్రమైన కిన్నెరసాని సందర్శనకు వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్వాగతం పలికారు.



వారితో పాటు ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు కూనంనేని, పాయం, తెల్లం, జారె, మట్టా, కోరం లకు ఆయన పుష్పగుచ్చాలు అందించారు. సోమవారం కిన్నెరసాని బోట్ హౌస్ వద్ద అతిథులను ఆయన కలుసుకొని శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముత్తయ్య, కందుకూరి రాము, చింతా నాగరాజు, పులి సత్యనారాయణ, వై. వెంకటేశ్వర్లు, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, ఒలపల్లి రాంబాబు, పాషా పాల్గొన్నారు.

## భర్తపై భార్య ఫిర్యాదు

**పాల్వంచ క్రైం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:** వివాహేతర సంబంధంతో తన భర్త శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... రంగాపురం గ్రామానికి చెందిన ధరావత్ రమాదేవి తన భర్త ఒం ప్రకాష్ వేరే మహిళతో వివాహేతర సంభందం పెట్టుకొని తనను రోజూ చిత్రహింసలకు గురి చేస్తున్నాడని, తనకు న్యాయం చేయాలని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**జీవోనెంబర్ 51ని సవరించాలి**
**పంచాయతీ కార్మికుల ఒక్క రోజు సమ్మె**



**ములకలపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** జీవోనెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు. పలు డిమాండ్ల సాధనలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పంచాయతీ కార్మికులు ఒక్కరోజు సమ్మెను స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్మల మధు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ళ తరబడి సమస్యలపై కార్మికులు ప్రభుత్వాలపై ఉద్యమాలు చేస్తున్నా వారి సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. కాని సఫాయి కార్మికులకు వారి పరిధిలో లేని పనులు అప్పజెప్పి కార్మికులు మరణిస్తున్నా ప్రభుత్వాలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాయని అన్నారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పిఇఎఫ్ ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, విధి నిర్వహణలో మరణిస్తే రూ.10లక్షలు ఇవ్వాలని, దహన సంస్కారాలు రూ.30వేలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని ఎడల సెప్టెంబర్ 8 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి రత్న, శనగానిశంకర్, వగ్గెల దారయ్య, కుంజ శ్రీను, వెంకన్న, ముత్యాలు, భద్రయ్య, అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కిన్నెరసానిని సందర్శించిన ముగ్గురు మంత్రులు

**పాల్వంచ రూరల్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:**



పాల్వంచ మండలం కిన్నెరసాని ప్రాజెక్టు పర్యాటక కేంద్రాన్ని ముగ్గురు మంత్రులు జూపల్లి కృష్ణారావు, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావులు సోమవారం సందర్శించారు. అనంతరం కిన్నెరసాని ప్రాజెక్టులో టూరిజం వారు ఏర్పాటు చేసిన బోటు షికారు చేసి అందులో ముగ్గురు మంత్రులు ఎమ్మెల్యేలు భోజనాలు చేయడం జరిగింది. అనంతరం జూపల్లి కృష్ణారావు, భట్టి విక్రమార్కలు మాట్లాడుతూ... టూరిజం హబ్ కిన్నెరసాని అని, కిన్నెరసానిని టూరిజం హబ్‌గా మారుస్తామని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల యూనిట్‌గా తీసుకొని చారిత్రాత్మక కట్టడాలను, కిన్నెరసానిని టూరిజంగా తీర్చిదిద్దుతామని అన్నారు. హాలాండ్ తరహాలో అభివృద్ధి చేయిస్తామన్నారు. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాలు టూరిజం ద్వారా టూరిజం వల్ల అభివృద్ధి చెందాయని అన్నారు. ఇటువంటి ప్రకృతి వాతావరణం మధ్య పర్యాటకులకు వసతులు కల్పించే దిశగా చేస్తామన్నారు.

## అను మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించిన కొత్వాల

**పాల్వంచ టౌన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:**



పాల్వంచ నూతనంగా ఏర్పాటు చేసిన అను మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఆస్పత్రిని సోమవారం కొత్వాల పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వసుంధరాదేవి, బాలయ్య, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, బద్ది కిషోర్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్‌లు పాల్గొన్నారు.

## తిమ్మంపేట పాఠశాలలో చిత్రకళా పోటీలు

**ములకలపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం చిత్రకళా పోటీలను నిర్వహించడం జరిగింది. కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు కల్పన చౌదరి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు గానే ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. అదే విధంగా పాఠశాల హెచ్ఎం బి శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం సంతోష కరమైన విషయమని అన్నారు.ఏజెన్సీలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం నైపుణ్యత, కళాత్మకత చూపిన విద్యార్థులకు సంస్థ నిర్వాహకులతో పాటు గ్రామ పెద్దలు తాండ్ర ప్రభాకర్, సభ్యులు రూప్ల నాయక్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# వెడ్డింగ్ డెస్టినేషన్ సెంటర్‌గా కిన్నెరసాని





**- జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం...**

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క**

**- జిల్లాను పర్యాటకం అనే పదానికిఒక పర్యాయపదంగా తీర్చిదిద్దుతాం : మంత్రి జూపల్లి**

**కొత్తగూడెం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, పర్యాటక శాఖా మంత్రి, ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డితో కలిసి పర్యాటక శాఖ అభివృద్ధి చేయడంలో భాగంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ముందుగా మంత్రులు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోమిత్‌రాజు, ఐటీడీఏ పీవో రాహుల్‌తో కలిసి కిన్నెరసాని ప్రాజెక్టులో బోటులో విహరించి కిన్నెరసాని అభయారణ్య ప్రాంతాన్ని, దీవులను పరిశీలించారు. ఈ సందరర్భంగా వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కిన్నెరసాని ప్రాజెక్టు వివరాలు నీటి నిల్వల గురించి ఉప ముఖ్యమంత్రి, పర్యాటకశాఖా మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా అందరికీ భోజనాలు వడ్డించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడారు.

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ.... కిన్నెరసాని అనేది చాలా చారిత్రాత్మకమైందని, దీని గురించి చాలా కావ్యాల్లో, అనేక గ్రంథాల్లో కిన్నెరసాని ప్రస్తావన ఉందని, చుట్టూ పచ్చని చెట్లు.. మధ్యలో విశాలమైన నీటి వనరు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి కిన్నెరసాని ప్రాజెక్టు అన్ని రకాలుగా అవకాశం ఉందన్నారు. పరిశీలన అనంతరం కలెక్టర్‌కు పర్యాటక రంగం అభివృద్ధి కోసం తగిన చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ నేపద్యంలోనే సంబంధిత ఇరిగేషన్, ఫారెస్టు, విద్యుత్, పర్యాటక, ఇతర సమన్వయంతో అభివృద్ధి చేస్తాం. వరల్డ్ బెస్ట్ ఒక కన్సెల్టెన్సీని ఎంపిక చేసి కిన్నెరసాని ప్రాజెక్టు అభివృద్ధి పనులు అప్పగించే ఆలోచనలో ఉన్నామన్నారు. అధికారులు ఖమ్మం జిల్లా ప్రాజెక్టు రిపోర్టు పంపితే కేంద్ర నిధులతో చేసుకొని ముందు వెళ్తామన్నారు. పర్యాటక పటంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దుతామన్నారు.

**- జిల్లాను పర్యాటకం అనే పదానికిఒక పర్యాయపదంగా తీర్చిదిద్దుతాం : మంత్రి జూపల్లి కృష్ణారావు**

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు, పర్యాటక ప్రాంతాలను కోరుతున్నాను. నెలలో ఒకసారి అయినా కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి పర్యాటక ప్రాంతాల్లో విడిది చేయాలని, దీని ద్వారా పర్యాటక ప్రాంతాలు ప్రాచుర్యంలోకి వస్తాయని అన్నారు. దీని ద్వారా పర్యాటకుల సంఖ్యతో పాటు ఆదాయం పెరుగుతోంది. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా ఇవాళ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించాం. కిన్నెరసాని రిజర్వాయర్‌లో బోటులో విహరించారు. కిన్నెరసాని వెడ్డింగ్ డెస్టినేషన్ సెంటర్‌గా తీరినచదిద్దడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని అదికారులను ఆదేశించారు. హైల్యాండ్స్‌లో కాటేజీల నిర్మాణానికి సంబంధిత పర్యావరణ అనుమతులు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. జిల్లాను పర్యాటకం అనే పదానికి పర్యాయపదంగా తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు. అనంతరం రూ.10.77 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కిన్నెరసానిలో జరుగుతున్న కాటేజీ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం కొత్తగూడెంలో రూ.12.36 కోట్లతో నిర్మిస్తున్న హరిత హోటల్, కన్వెన్షన్ సెంటర్ పనుల పురోగతిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టూరిజంజీఎం హోటల్స్ నాథన్ కట్టి, టూరిజం డీఈ రామకృష్ణ,ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, అటవీశాఖ ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్జీదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**ఖమ్మం,ఆగస్టు 12, ప్రభాతవార్త:**
అర్జీదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో అర్జీదారుల నుండి ఆయన వినతులు స్వీకరించి తగుచర్య నిమిత్తం ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కామేపల్లి మండంల మర్రిగూడెం, జాస్తిపల్లి రెవిన్యూ గ్రామానికి చెందిన కిలారి కల్పన తన భర్త 2010 మేలో చనిపోయినట్లు సర్వేనెం.426అ/1,426అ/4లో ఉన్న తమ 3.23ఎకరాల భూమిని తన బావ కిలారి బాబురావు తనకు తెలియకుండా తన పేరున మార్చుకున్నారని తమ భూమి తమకు ఇప్పించగలందులకు కోరగా కామేపల్లి తహాశీల్దార్‌కి తగుచర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం చిన్నమునగాల గ్రామం సర్వేనెం.205/అలో ఎకరం భూమిని కొనుగోలు చేసినట్లు అట్టి భూమికి పాస్‌బుక్ ఇప్పించగలందులకు కోరగా, తహాశీల్దార్ కొనిజర్లకు తగుచర్యకై ఆదేశించారు. వైరా మండలం సిరిపురం గ్రామం నుండి ఇనపనూరి వీరయ్య తనకు 65 సంవత్సరాల వయస్సు ఉందని వృద్దాప్య పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవోకి తగు చర్యకై ఆదేశించారు. కల్లూరినగర్, ఖానాపురం వాసులు మిషన్ భగీరధ కనెక్షన్ల కొరకు కోరగా, ఈఈ మిషన్ భగీరథని తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి అరెకోడు రెవిన్యూ గ్రామం నుండి చాపల వీరభద్రం తనకు సర్వేనెం.229లో 1.30ఎకరాల భూమి ఉందని తన స్వాదీనంలోనే ఉందని రిజిస్ట్రేషన్ కొరకు కోరగా తహాశీల్దార్‌కి తగు చర్యకై ఆదేశించారు. ఖమ్మం నగరానికి చెందిన ఎస్కె మీరాబి, తనకు రఘునాథపాలెం మండలం కోయచెలక సర్వేనెం.192లో 75చదరపు గజాల ప్లాట్ ఇచ్చారని కానీ అక్కడ ప్లాట్ లేదని, దయతో న్యాయం చేయాలని కోరగా తహాశీల్దార్‌ని పరిశీలించి తగు చర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం ఎల్.గోవిందాపురం నుండి మందా బాయమ్మ తన భర్త వ్యవసాయంలో నష్టం రావడంతో 2015లో ఆత్మహత్య చేసుకున్నట్లు ఆర్దిక సహాయం ఇప్పించగలందులకు కోరగా తహాశీల్దార్‌ను పరిశీలించి తగు చర్యకై అదనపు కలెక్టర్ ఆదేశించారు. కాకర్లపల్లి నుండి వెల్లటూరి సాయిభూషన్ తన తల్లిగారు కాకర్లపల్లి వెటర్నరీ సెంటర్‌లో వెటర్నరీ అసిస్టెంట్‌గా పనిచేస్తూ అక్టోబర్ 2023లో చనిపోయారని కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం ఇప్పించగలందులకు కోరగా, కలెక్టరేట్ ఏవోకి తగుచర్యకై ఆదేశించారు. ప్రభుత్వపాఠశాలల సర్వీస్ పర్సన్ స్వీపర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా వారు ప్రభుత్వ పాఠశాలల్లో తొలగించిన స్వీపర్లను సర్వీస్ పర్సన్స్ స్కావెంజర్లుగా తిరిగి పాతవారినే తీసుకోవాలని కోరగా, జిల్లా విద్యాదికారిని పరిశీలించి తగు చర్యకై ఆదేశించారు. వైరా పట్టణ: నుండి పి.రేణుక, తమది నిరుపేద కుటుంబమని, ప్రభుత్వ శాఖలో అటెండర్ ఉద్యోగం ఇప్పించగలందులకు కోరగా పరిశీలనకై జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఆదేశించారు. ఈ గ్రీవెన్స్‌డే జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికులకు లాభాల వాటా సాధించిన ఘనత మహేంద్రదే

**- శ్రామిక వర్గశ్రేయోరాజ్యం కోసం శ్రమించిన కారణ్మిక నేత కేఎల్ మహేంద్ర**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**- సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కేఎల్ మహేంద్ర 17వ వర్ధంతి**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 12 - ప్రభాతవార్త:**
సింగరేణి కార్మికవర్గానికి లాభాలవాటా సాధించి పెట్టిన ఘనత కేఎల్ మహేంద్రదేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కేఎల్ మహేంద్ర 17వ వర్ధంతిని సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం శేషగిరిభవన్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత మహేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సంస్మరణ సభలో కూనంనేని మాట్లాడుతూ... సింగరేణి సంస్థ నష్టాలకు ఎమ్మెల్యే కారణమంటూ అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆరోపణలపై కేఎల్ మహేంద్ర తీవ్రంగా స్పందించారన్నారు. ముఖ్యమంత్రి హామీని చట్టబద్ధ హక్కుగా సాధించేందుకు మహేంద్ర కృషి చేశారని అన్నారు. రెండున్నర దశాబ్దాలుగా కార్మికుల లాభాల వాటాను అనుభవిస్తుంటే ముఖ్యమంత్రులు లాభాల వాటా శాతాన్ని ప్రకటిస్తూ తామేదో కార్మికులకు మేలు చేసునతన్నామని ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమాన అవకాశాలతో బ్రతుకుసాగిందే లోకాన్ని నిర్మించాలని మహేంద్రకలలు కనేవారని ఆ లక్ష్యం ఇంకా నెరవేరలేదన్నారు. సింగరేణి యాజమాన్యంతో పాటు జాతీయంగా, అంతర్జాతీయంగా యాజమాన్యాలతో జరిగిన చర్చల్లో సమయస్ఫూర్తితో వ్యవహరించి కార్మిక వర్గానికి అనేక హక్కులు సాధించి పెట్టారని కొనియాడారు. శ్రామిక వర్గ శ్రేయోరాజ్యం కోసం తన జీవితకాలమంత ప్రమించిన అంతర్జాతీయ శ్రామిక యోధుడు కేఎల్ మహేంద్ర లేనిలోటు కార్మిక వర్గానికి తీరనిది. ఆయన ఆశయాల సాధన కోసం కార్యకర్తలు పునరంకితం కావడం ద్వారానే ఆయన కోరుకున్న సమసమాజాన్ని స్థాపించగలమన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, జి.వీరస్వామి, నగేష్, కే.రాములు, గట్టయ్య, మాతంగి లింగయ్య, అన్యం లక్ష్మీనారాయణ, యూసుఫ్, జహీర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి ఊరేగింపు విశిష్టతపై ప్రచారం

**కార్పొరేషన్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**



త్రైత సిద్దాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోదానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో నగరంలో సారథినగర్ రోడ్ నెంబర్ 2లో త్రైత సిద్దాంత ఆధ్యాత్మిక గ్రంథముల ఇందూ ధర్మ ప్రచారం నిర్వహించడం జరిగింది. శ్రీ కృష్ణ భగవానుడికి మాత్రమే ఊరేగింపు చేయాలని దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటామన్నారు. అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలని ఊరిలోని వారందరికి ఎరుక పరచుటకుఈ ఊరు ఎరిగింపు కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. పూర్వం శ్రీకృష్ణాష్టమి 11రోజుల పాటు చేసేవారు చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారు అని ప్రబోద సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోద సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ అధ్యక్షుడు సభ్యులు నాగరాజు, సత్యం, సాంగ్యా, ఉమేష్, సంజయ్, విజయమ్మ, జయలక్ష్మి, సుజాత, మమత, అశ్విని, వినురాధ, దివ్య,భవాని, ఐశ్వర్య, అలేఖ్య తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# నిద్రలేచింది మొదలు... పనిలో నిమగ్నమవ్వాలి

**ఏ గ్రామ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలి**

**వ్యవసాయశాఖ ఏఈవోలకూ ఇదే వర్తిస్తుంది**

**ఖచ్చితంగా వారి పరిధిలోని క్లస్టర్లోనే ఉండి పనిచేయాలి**

**వచ్చే సోమవారం నాటికి ఇది అమలు కావాలి**

**గ్రామ కార్యదర్శులపై ఎంపిడివోల పర్యవేక్షణ తప్పనిసరి**

**వారి పనితీరును ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలి**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**ఖమ్మం రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

నిద్రలేచింది మొదలు పనిలో నిమ్నగ్నమవ్వాలని, ఏ గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండి పనిచేయాలని తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అప్పుడే గ్రామంలో నెలకొన్న సమస్యలు స్థానిక స్థితిగతులపై పట్టు కలిగి ఉంటారన్నారు.. పాలేరు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పలు పంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదులు అందాయని, మొదటి తప్పుగా మందలించి వదిలేయడం జరిగిందని, ఇదే పునారవృత్తం అయితే ఊరుకునేది లేదని, వారికి ట్రాన్స ఫర్ అనేదిఉండదని, శాఖపరమైన చర్యలకు పూనుకోవాల్సి ఉంటుందని గ్రామ కార్యదర్శులను హెచ్చరించారు. అలాగే వ్యవసాయశాఖ ఏఈవోలు కూడా వారు పనిచేసే క్లస్టర్ పరిధిలోనే నివాసం ఉండాలని సూచించారు. ఓ గ్రామంలో నివాసం ఉంటూ మరో గ్రామంలో లేదా వేరే మండలం నుంచి ఇంకో మండలంలోని ఏదైనా గ్రామంలో పనిచేసేవారు తక్షణమే వారు పనిచేసే గ్రామాలకు నివాసం వెళ్లాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా ఇది అమలు కావాలని డిపివోకు సూచించారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయపురంలోని టిసివి రెడ్డి ఫంక్షన్‌హాల్లో ఖరీఫ్ పంటల సాగు, పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నియోజకవర్గంలోని మేజర్ గ్రామ పంచాయితీలకు చెందిన కార్యదర్శుల నుంచి ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయితీల్లో డైనమిక్‌గా పనిచేసే కార్యదర్శులను నియమించాలన్నారు. ఖమ్మం రూరల్ పెద్దతంగా లాంటి మేజర్ గ్రామ పంచాయితీల్లో అవసరాన్ని బట్టి మరో పంచాయితీ కార్యదర్శిని కూడా నియమించాలని సూచించారు. రాబోవు ఏడాది లోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని అత్యవసరమైనవి తప్ప దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు. పలువురు సిబ్బంది కాసులకు కక్కుర్తిపడి పాఠశాలలకు 200 మీటర్ల లోపు కూడా మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చారని వాటి వివరాలను సేకరించి వారిపై చర్యలకు ఉపక్రమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**– ప్రజలను వేదిస్తే ... టార్గెట్ చేస్తా....**



ఎవరి పని వారు చేసుకుంటూ పోతే ఎవరిని మందిలించనని కానీ ఏదైనా పనికోసం ప్రజలు ఆయా గ్రామల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది దగ్గరికి వచ్చినప్పుడు వారిని ఆ పనిచేయకుండా వారి దగ్గర ఏదైనా ఆశించి ఇబ్బందులకు గురిచేసినట్లు తన దృష్టికి తెస్తే ఆ సిబ్బందిని కానీ ఆ అధికారిని కానీ ఖచ్చితంగా టార్గెట్ చేస్తానని హెచ్చరించారు. ఆయా గ్రామ పంచాయితీ పరిధిలో వికలాంగుల, వృద్దాప్య, వితంతు మొదలగు పెన్షన్‌కు అర్హులైన వారిని గుర్తించాలని అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వోద్దని అన్నారు. అర్హులకు ఎంతమంది ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్దంగా ఉందని పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు. సీజనల్ వ్యాదులు ప్రబలకుండా అంగన్‌వాడీలు, ఆశావర్కర్లను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ తన సొంత ఖర్చులతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంటును ఏర్పాటు చేయిస్తానని త్వరలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బందితో మాట్లాడుతూ రైతు రుణమాఫీ ఎంతమందికి అందింది ఇంకెంతమందికి అందాలనే జాబితాను రూపిందించాలన్నారు. అందని వారికి ఏ రిమార్క్ కింద అందలేదో అనేది కూడా చెప్పాలన్నారు. పామాయిల్ సాగు, ఖరీఫ్ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. రైతు వేదికల వద్ద రైతు సోదరులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జెడ్పి సీఈవో, డిపివో, డిఎల్‌పివో, ఎంపిడివోలు, ఎంపివోలు, పంచాయితి కార్యదర్శులు, వ్యవసాయశాఖ అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఇతర శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనను పటిష్ట కార్యాచరణతో విజయవంతం చేయాలి

**అధికారుల సమీక్ష సమావేశంలో**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, ఆగస్టు 12, ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి పర్యటనను పటిష్ట కార్యచరణ తో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం తర్వాత వైరాలో 50వేల మంది రైతులతో ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు, వారికి కేటాయిం చిన విధులను మనసు పెట్టి నిర్వర్తిం చాల న్నారు. ఈ నెల 14న సీనియర్ అధికారులు, మంత్రులు జిల్లాకు రానున్నట్లు వసతి ఏర్పాట్లలో లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆగస్టు 15న కలెక్టరేట్, పెరేడ్ గ్రౌండ్స్‌లో పతాక ఆవిష్కరణ పిదప, సాంస్కృతిక కార్యక్రమాలు అవార్డుల ప్రదానం ఉంటుందని ఉదయం 11.30గంటల కల్లా విధులు కేటాయించిన అధికారులు వైరా సభాస్థలి చేరుకోవాలన్నారు. స్టేజ్‌పై ఏర్పాట్లు, ప్రోటోకాల్ ఖచ్చితంగా పాటించడం చేయాలన్నారు. అగ్రిక ల్చర్, హార్టికల్చర్, పశు సంవర్ధక శాఖలకు డెకరే షన్ బాధ్యతలు అప్పగించామన్నారు. 200 మందితో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటా యన్నారు. 8ఎంక్లోజర్లు ఉంటాయని, క్రౌడ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని అన్నారు. 4చోట్ల పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రవేశం, నిష్క్రమణలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 3 గ్రీన్ రూమ్‌లకు బాద్యులను కేటాయిం చాలన్నారు. అగ్నిమాపక అధికారులు ఫైర్ ఇంజన్, ఆగ్నిమాపక పరికరాలతో అందు బాటులో ఉండాలన్నారు. జనరేటర్లు అందు బాటులో ఉంచాలని, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలని ఆయన తెలిపారు. బారికేడ్లు, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్యశిబిరాలను హెలిప్యాడ్, సభాస్థలిలో ఏర్పా టు చేయాలని ఆయన తెలిపారు. అధికారులు సమన్వయంతో ఎక్కడ తప్పిదాలకితావివ్వకుండా పర్యటన సాఫీగా జరిగేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.మదుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సన్యాసయ్య, జిల్లా రెవిన్యూ అధికారిణజ ఎం.రాజేశ్వరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఖమ్మం టౌన్



**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్**



## అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన

**ఖమ్మం రూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం అరెకోడు, అరెకోడు తండాల్లో సిసి రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే తల్లంపాడు నుంచి పైనంపల్లి వరకు ఆర్అండ్‌బి రోడ్డు విస్తరణ పనులకు తల్లంపాడు వద్ద శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి భరతనాట్యం పోటీలలో హార్వెస్ట్ విద్యార్థినుల ప్రతిభ

**ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 12, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ వారి ఆద్వర్యంలో కల్చరల్ ఫైన్ ఆర్ట్ ఫెడరేషన్ వారు నిర్వహించిన 8వ జాతీయ స్థాయి భరతనాట్యం పోటీలలో తమ విద్యార్థినులు పాల్గొని ఉత్తమ గ్రూప్ డ్యాన్స్ పతకంతో పాటు, పలు బహుమతులు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తారీఖున హైద్రాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ నందు నిర్వహించిన భరత నాట్యం సీనియర్ విభాగంలో గ్రూప్ డ్యాన్స్ నందు తమ విద్యార్థినులు పాల్గొని అద్భుతంగా భరత నాట్య ప్రదర్శన ఇవ్వడం జరిగిందన్నారు. తమ విద్యార్థినులు జి.త్రిషికారెడ్డి, జి.వైశాలిరెడ్డి, ఎస్.వి.కమలికలకు ఉత్తమ గ్రూప్ డ్యాన్స ట్రోపీతో పాటు, జాతీయ స్థాయి, ద్వితీయ స్థానం, పతకం, ప్రశంసాపత్రాలు అందజేశారన్నారు. సోమవారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి విద్యార్థినులకు అభినందించి, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.

## బిజేపి ఆద్వర్యంలో హర్‌ఘర్ తిరంగా

**ఖమ్మం, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మంనగరంలోని శ్రీ రక్షా హాస్పిటల్ వద్ద బిజేపి హర్‌ఘర్ తిరంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన బిజేపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, బిజేపి రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 13వ తేది నుండి 15వ తేది వరకు ప్రతి భారతీయుడు కూడాను వారి యొక్క ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హార్‌ఘర్ తిరంగా ఖమ్మం జిల్లా కన్వీనర్ బిజేపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యాంసుందర్, ఖమ్మం ఆసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, శ్రీరక్ష హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏడుకొండలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.




# పీకేఓసీలో ప్లేడేల సంఖ్య పెంచాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు ఇఫ్టూ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 12 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 సెక్షన్‌లో ప్లేడేల సంఖ్య పెంచాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం



ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాష, ఎ.మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

**- సింగరేణి ఆస్పత్రిలో ఏసీలకు మరమ్మతులు చేయాలి**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలోని ఏసీలకు మరమ్మతులు చేయించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. అన్ని ఏసీలకు రెండురోజుల్లో మరమ్మతులు చేయిస్తామని, ఏరియా ఇంజనీరు హామీనిచ్చినట్లు ఐఎఫ్‌టీయూ నాయకులు నాసర్‌పాష తెలిపారు.

## మణుగూరు రైల్వేస్టేషన్‌రోడ్డులో వీధిలైట్ల ఏర్పాటుపట్ల హర్షం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 12 :*



మణుగూరు రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు చేయడం పట్ల ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సోమవారం ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీవర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 12 :*



గ్రామపంచాయతీవర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఒక్కరోజు సమ్మె నిర్వహించారు. మణుగూరు ఎంపీడీవో కార్యాలయం ఎదుట 14పంచాయతీల్లో పనిచేసే వర్కర్లు సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొడిశాల రాములు, నెల్లూరు నాగేశ్వరరావు, టీవీఎంవీ ప్రసాద్, లెనిన్‌బాబు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, సదానందం, శంకరయ్య, రాములు, రమేష్, మణెమ్మ, రంగమ్మ, అనసూర్య, వెంకటయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఆర్టీసీడిపో వద్ద డ్రైవర్ల నిరసన ఆందోళన

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 12 :*

మణుగూరు ఆర్టీసీడిపో వద్ద డ్రైవర్లు సోమవారం ప్రైవేటు బస్సులు నిలిపివేసి నిరసన ఆందోళన నిర్వహించారు. బ్రీత్‌ఎనలైజర్ పరికరాన్ని మార్చాలని డిమాండ్ చేస్తూ డిపోవద్ద బైఠాయించారు. మద్యం సేవించకపోయినా బ్రీత్‌ఎనలైజర్ పరికరంలో మద్యం సేవించినట్లు చూపుతుందని డ్రైవర్లు ఆరోపించారు. మిషన్ తప్పిదం వల్ల ఇద్దరు ఆర్టీసీ, ఒక అద్దె బస్సు డ్రైవర్‌ను విధుల నుంచి నిలుపుదల చేశారని, వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న మణుగూరు సీఐ సతీష్‌కుమార్, ఎస్సై మేడ ప్రసాద్‌లు ఆర్టీసీ డిపో యూనియన్ నాయకులు, అధికారులు, డ్రైవర్లతో బ్రీత్‌ఎనలైజర్ పరికరంపై ఉన్న సందేహాలపై చర్చించి తగిన సూచనలు ఇవ్వడంతో నిరసన ఆందోళన విరమించి బస్సు సర్వీసులను నడిపారు.



## ధ్రువీకరణ పత్రాల కోసం సంఘాల నుంచి లెటర్లు అవసరంలేదు

**- మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 12 :*



కుల, ఆదాయ, నివాస తదితర ధ్రువీకరణ పత్రాల కొరకు వివిధ సంఘాల నుంచి లెటర్లు తెస్తున్నారని అవి అవసరం లేదని మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి అన్నారు. ఆయన సోమవారం స్థానిక తహశీల్దారన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. టీసీ, పాత సర్టిఫికెట్ల నకళ్ల జతపరిస్తే సరిపోతుందన్నారు. కుల, ఆదాయ, నివాస, ఈడబ్ల్యూఎస్, నాన్‌క్రిమిలేయర్, ఓబీసీ, ఫ్యామిలీమెంబర్ సర్టిఫికెట్ల కొరకు వివిధ సంఘాల నుంచి ధ్రువీకరణలు తెస్తున్నారని, అటువంటి ధ్రువీకరణలు, అఫిడవిట్లు అవసరం లేదన్నారు. టీసీ, పాత సర్టిఫికెట్ల నకళ్ల జతపరిస్తే తదుపరి విచారణ చేసి సర్టిఫికెట్లు జారీచేస్తామని ఆయన తెలిపారు.

## సీతారామప్రాజెక్టు నీటిని తుమ్మలచెరువుకు అనుసంధించాలి

*అశ్వాపురం,ఆగస్టు12,ప్రభాతవార్త.*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామప్రాజెక్టు నీటిని మొదటి పంప్‌హౌజ్‌కు కూతవేటు దూరంలో వున్న 10వేల ఎకరాల ఆయకట్టు కలిగివున్న కాకతీయుల కాలంనాటి వర్షాధారమైన తుమ్మల చెరువుకు పైప్‌లైన్ ద్వారా అనుసంధించాలని మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మా మండలంలో నిర్మించిన ప్రాజెక్టు ద్వారా స్థానిక రైతులకు సాగునీరు ఇవ్వకుండా నీటిని ఇతర ప్రాంతాలకు తరలిస్తే సహించబోమని,స్థానికులకు మొదటి ప్రాధాన్యత అంటేనే ప్రాజెక్టు నిర్మాణానికి భూములు ఇచ్చామని గుర్తు చేశారు.తుమ్మలచెరువు ప్రధాన సాగునీటి వనరుగా మొండికుంట మల్లెలమడుగు రామచంద్రాపురం నెల్లిపాక బంజర ఆనందాపురం సీతారామపురం బీజీకొత్తూరు గ్రామాలు ఏర్పడ్డాయని వేలాదిమందికి జీవనోపాధిని కల్పిస్తున్న తుమ్మలచెరువు కేవలం వర్షాధారంపై ఆధారపడకుండా వుండేందుకు ప్రాజెక్టు నీటిని పైప్‌లైన్ ద్వారా అనుసంధించాలని,ఇదే ఆయకట్టు రైతుల చిరకాల వాంఛ అని తెలిపారు.తుమ్మలచెరువుకు ప్రాజెక్టు నీరు రాకపోతే ప్రాజెక్టును అడ్డుకునేందుకు రైతులు వెనుకాడబోరని గుర్తు చేశారు.

## నిషేధిత ఎండు గంజాయి పట్టివేత

*భద్రాచలం,క్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు గల ఆర్టీవో కార్యాలయం వద్ద ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రహిమున్నీసాబేగం ఆధ్వర్యంలో సాధారణ వాహన తనిఖీలు చేపట్టగా అనుమానస్పదంగా కనిపించిన ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు ఆపి తనిఖీ చేశారు. వారి వద్ద నిషేధిత ఎండు గంజాయి ఉండటాన్ని గమనించి వాహనాన్ని, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా సీఐ రహిమున్నీసాబేగం మాట్లాడుతూ .. పట్టుబడిన గంజాయి 6 కేజీలు ఉందని, దీని విలువ రూ.1.5లక్షలు ఉంటుందని వెల్లడించారు. తనిఖీలలో ఎస్సై అల్లూరి సీతారామరాజు, హెడ్‌కానిస్టేబుల్ అలీం, కానిస్టేబుల్స్ బాబు, వీరబాబు, లలిత, రాకేష్, మనోహర్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావదినోత్సవం

*అశ్వాపురం,ఆగస్టు12,ప్రభాతవార్త.*



ఎఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్‌సాయి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థిసంఘం ఎఐఎస్ఎఫ్ అని,స్వాతంత్రోద్యమంలో అసువులుబాసిన భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖ్‌దేవ్ ఆజాద్ ఇంకా ఎందరో అమరవీరుల ఆశయ సాధనకోసం బాబ్రుద్దిన్ బసు ప్రేమ్‌నారాయణ భార్గవ్‌ల నాయకత్వాన 1936ఆగస్టు12న ఎఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని గుర్తుచేశారు.ఆనాటి నుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిసచెర నుండి మాతృభూమి విముక్తికై సాగిన వీరోచిత స్వాతంత్రనయ ఉద్యమంలో తెలంగాణ రైతాంగపోరాటంలో ప్రభుత్వవిద్య పరిరక్షణకై శాస్త్రీయ విదనయ కామన్ విద్యావిధానం అమలుకోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి అక్కినపల్లి నాగేంద్రబాబు మండల నాయకులు కొప్పుల ఆదిత్యరామ్ ఈతలపాటి సాయికిరణ్ కత్తుల వినోద్‌కుమార్ రాము రఘు వంశీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలలో పురుష ఉపాధ్యాయులను నియమించడం విడ్డూరం

**-సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీనునాయక్**

*భద్రాచలం,క్రైం, ప్రభాతవార్త :*

బాలికల ఆశ్రమ పాఠశాలలో పురుష ఉపాధ్యాయులను నియమించి బాలికల మానంతో అధికారులు ఆట ఆడుతున్నారని, అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీనునాయక్, జిల్లా అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం సేవాలాల్ సేన సమావేశం భూక్య నరేష్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బాలికల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను మాత్రమే నియమించాలని నిబంధనలు చెపుతున్నా నిబంధనలకు విరుద్ధంగా పురుష ఉపాధ్యాయులను బాలికల పాఠశాలలో ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. బాలికల పాఠశాలలో పనిచేస్తున్న పురుష ఉపాధ్యాయులను తొలగించకపోతే సేవాలాల్‌సేన పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజునాయక్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు సీతారాంనాయక్, భదవత్‌సురేష్‌నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్‌ను అభినందించిన ఆశ్రమ సిబ్బంది

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ పండుగల ప్రాముఖ్యత, పండుగలు జరుపుకునే విధానం అంశంపై ఐటిడిఏ అధికారులు నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో మండల పరిధిలోని నారాయణరావుపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థి కంగాల రాజేష్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో, జిల్లా ఎస్పీ, భద్రాచలం శాసనసభ్యుడు తదితర అధికారుల ఆధ్వర్యంలో ద్వితీయ బహుమతిని, మెమెంటోను ఆ విద్యార్థి అందుకోవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. నారాయణరావుపేట హెచ్ఎం బి.నాగేశ్వరరావు సమక్షంలో పలువురు ఉపాధ్యాయులు సోమవారం పాఠశాలలో ఆ విద్యార్థి కంగాల రాకేష్‌ను అభినందించారు. ఇదే స్ఫూర్తితో కొనసాగుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆ విద్యార్థి రాకేష్‌ను ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు నాగభూషణం, కోటేశ్వరరావు, లక్ష్మి, జయబాబు, రాజు, శివప్రసాద్,శ్రీను, శ్యాంలాల్, రవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సులోచనకు సన్మానం

భద్రాచలం, ప్రభాతవార్త ::



భద్రాచలం పట్టణంలో ఐటిడిఏ సమావేశ మందిరంలో రెవెన్యూ విభాగంలో రెవెన్యూ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సులోచన పాల్వంచ ఎస్‌డీసీ కార్యాలయంకు బదిలీపై వెళ్ళిన సందర్భంగా ఐటిడిఏ యూనిట్ అధికారులు, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ .. ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన తరువాత అధికారుల నుంచి మొదలుకుని అటెండర్ స్థాయి ఉద్యోగాల వరకు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి బదిలీలు అనేది సార్వసాధారణమని, తాను చేస్తున్న కార్యాలయంలో బాధ్యతగా విధులు నిర్వహించి ప్రజలకు తన వంతు సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సులోచన మాట్లాడుతూ .. ఐటిడిఏలో పనిచేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సులోచనను ఐటిడిఏ అధికారులు, సిబ్బంది, మహిళా ఉద్యోగులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీ అగ్రికల్చర్ భాస్కర్, జీసీడీవో అలివేలు మంగతాయారు, డీటీఆర్‌వైఈఆర్ శ్రీనివాస్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీలభాయ్, మేనేజర్ ఆదినారాయణ, మాధవి, సంధ్య, భవాని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ,పీఎంపీలు పరిమితికి మించి వైద్యం చేయకూడదు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని మోరంపల్లిబంజర పీహెచ్‌సీ పరిధిలో గల ఆర్ఎంపీ, పీఎంపీలకు డా.ఎం.లక్ష్మీమసాహితి అధ్యక్షతన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా డెమో డీఎం అండ్‌హెచ్‌వో మాట్లాడుతూ .. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఇప్పుడు వర్షాకాలంలో ఎక్కువగా మలేరియా, డెంగ్యూ ప్రబలే అవకాశం ఉన్నందున ఆర్ఎంపీ, పీఎంపీలు తమ పరిధి లోబడి, అర్హతకు మించి వైద్యం చేయరాదని, చిన్న చిన్న వ్యాధులకు ప్రథమ చికిత్స చేసి వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు రిఫర్ చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అబార్షన్ కానీ, లింగవివక్షత కాని, లింగనిర్ధారణ పరీక్షలకు పంపడం చేయకూడదని అని తెలిపారు. ఏదైనా క్లిష్టమైన కేసులను మీ దగ్గరే ఉంచుకోకుండా రిఫర్ చేయాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు, సిబ్బందితో సమన్వయంతో కలిసి పనిచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని, ఏదైనా మలేరియా, డెంగ్యూ కేసులు సమాచారం ఉంటే వెంటనే వైద్యాధికారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో బీ.సోమ్లు, ఎస్‌యూవో బీ.జీతు, హెచ్‌ఈవో బీ.రవి, ఆర్ఎంపీ, పీఎంపీల మండల ప్రెసిడెంట్ సెక్రటరిలు పాల్గొన్నారు.

## మృతిచెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు నివాళులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేనందున తక్కువ వేతనాలతో పనిభారం ఎక్కువ ఉండడం వల్ల రాష్ట్రంలో పలువురు సమగ్ర శిక్ష ఉద్యోగులు మృతిచెందుతున్నారని, ఎస్ఎస్ఏ ఉద్యోగ సంఘ నాయకులు అభిప్రాయ పడ్డారు. దుమ్ముగూడెం విద్యావనరుల కేంద్రం వద్ద ఇటీవల మరణించిన సమగ్ర శిక్ష ఉద్యోగుల చిత్రపటాలకు పలువురు ఉద్యోగులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... పెరిగిన నిత్యావసర వస్తువుల కుటుంబపోషణ భారాన్ని మోయలేక నిరాశ నిస్పృహలతో సగటున ప్రతి నెలకు ఇద్దరు చొప్పున చనిపోతున్నారని, గత జూలై నెలలో రాష్ట్ర వ్యాప్తంగా నలుగురు సమగ్ర శిక్ష ఉద్యోగులు గుండెపోటుతో మరణించారని వారు గుర్తు చేశారు. ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం, క్రమబద్ధీకరణ సాధ్యం కాని పక్షంలో మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలని, రూ.5లక్షల ఆరోగ్యబీమా, రూ.10లక్షల జీవితబీమా, ఉద్యోగ విరమణ చేసే వారికి రూ.10లక్షలు ప్రయోజనం ప్రభుత్వం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొమరం ముద్దిరాజు, కల్లూరి తులసీరాం, గుండి దుర్గారావు, గద్దల సతీష్, పాయం రామలక్ష్మి, ఎస్.భవాని, కే.రాగిణి, కాక జయరావు, కంచర్ల ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

# దొంగల గుట్టు రట్టు ..!

**-తాళం వేసిన ఇళ్ళులే టార్గెట్**

**-ఛేధించిన సీఐ సంజీవరావు**

**-సుమారు రూ.3లక్షల ఆభరణాలు, మొబైల్‌ఫోన్ స్వాధీనం**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలముఠా గుట్టు రట్టైంది. తాళం వేసిన ఇండ్లనే టార్గెట్‌గా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న వీరి ఆగడాలకు భద్రాచలం పోలీసులు అడ్డుకట్ట వేశారు. వివరాలలోకి వెళితే .. ఎస్పీ రోహిత్‌రాజ్,



ఏఎస్పీ అంకిత్‌కుమార్‌సంక్వార్ పర్యవేక్షణలో పట్టణ సీఐ సంజీవరావు, వారి సిబ్బంది ఇద్దరు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. సోమవారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీ.ఐ సంజీవరావు మాట్లాడుతూ ... పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీకు చెందిన మాలోత్ విక్రమ్, సుందరయ్యనగర్ కాలనీకు చెందిన వేములవాడ జీవన్‌ప్రకాష్ అనే ఇద్దరు వ్యక్తులు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో పగలు తాళం వేసిన ఇండ్లను ఎంచుకుని, రాత్రిళ్ళు ఆ ఇండ్లలో దొంగతనాలు చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, ఈ తరుణంలో వీరు పట్టణంలోని ఆదర్శ్‌నగర్ కాలనీ, జగదీష్‌కాలనీలోని ఇండ్లలో చొరబడి బంగారు ఆభరణాలు, నగదు వంటి అపహరించారని వెల్లడించారు. వీరి వద్ద నుంచి 8 తులాల బంగారం, 20 తులాల వెండి, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. వీటి విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని అంచనా వేశారు. మొదటి వ్యక్తి అయిన మాలోత్ విక్రంపై గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటుగా మహబూబాబాద్ జిల్లాలోను పలు దొంగతనం కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు సహకరించిన పట్టణ పోలీసు సిబ్బంది అభినందనలు తెలియజేశారు. సమావేశంలో పట్టణ ఎస్సైలు విజయలక్ష్మి, పీ.వీ.ఎన్.రావు, సిబ్బంది ఉన్నారు.

## మృతిచెందిన ఆశ్రమ పాఠశాల విద్యార్థి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

**-ఏవీఎస్‌పీ డిమాండ్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కుంజా దీపక్ గత రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా .. మృతుని కుటుంబానికి ఐటిడిఏ నష్టపరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని ఏవీఎస్‌పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర డిమాండ్ చేశారు. ఆ సంఘ సమావేశం సోమవారం రేగుంట గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా సోందె మల్లుదొర మాట్లాడుతూ .. దీపక్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తున్నామని, ఆశ్రమ పాఠశాలకు వసతి చుట్టూ ప్రహరీగోడలు ఎత్తుగా నిర్మించాలని, పిట్టగోడలు ఉండడం వలన విద్యార్థులు పండుగలకు ఇంటికి వెళ్ళిన్ వచ్చిన పరిస్థితులు ఏర్పడ్డాయని, పాఠశాలలో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆయన అన్నారు. అలాగే ఐటిడిఏ పరిధిలో ఆశ్రమ పాఠశాలలకు సంబంధించి ప్రహరీ గోడలు ఎత్తుగా నిర్మించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సాయం శ్రీను, వర్సా రాముడు, కుంజా భద్రం, శివ, కోర్సా శ్రీరాం, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం మా జన్మహక్కని గొంతెత్తిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

మధిరరూరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:

స్వాతంత్ర్యం మా జన్మహక్కని గొంతెత్తిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ అన్నారు. మండల పరిధిలోని ఖాజీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద సోమవారం ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను లక్ష్మణ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో అక్కడక్కడ ఎవరికి వారుగా పోరాడుతున్న విద్యార్థులను ఏకం చేసి జాతీయస్థాయిలో ఏర్పడిన తొలి విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ నిలిచిందన్నారు. ఈ విద్యార్థి సంఘం నేటికీ 88సంవత్సరాలు పూర్తిచేసుకొని 89సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సంఘం ఏఐఎస్ఎఫ్ విద్య కాషాయకరణకు వ్యతిరేకంగా కామన్ విద్యావిధానం కోసం విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూ విద్యార్థుల పక్షాన నిలబడిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రాంతి, రమేష్, వెంకటేష్, కళాశాల విద్యార్థులు విజయ్, ఆకాష్, అంకిత, పూజ, స్వప్న, శ్రావణి పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఘన నివాళి

ముదిగొండ ఆగష్టు 12, ప్రభాతవార్త :



ముదిగొండ మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం న్యూ లక్ష్మీపురం నందు సోమవారం సమగ్ర శిక్ష ఉపాధ్యాయులు ఉద్యోగులు ఘనంగా నివాళులర్పించారు. ఈ పాఠశాల ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ బందారు ఇందిర అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేనందువల్ల తక్కువ వేతనాలు పనిభారం పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడంతో పోషణ భారాన్ని మోయలేక నిరాశకు గురవుతున్నారని వాపోయారు. సగటున ప్రజలు ఇద్దరు చొప్పున కొన్ని వందల మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా మృతి చెందిన వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను గుర్తించి రెగ్యులర్ చేయాలని చనిపోయిన వారికి సంఘీభావంగా నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేసి మౌనం పాటించారు. పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది సఫియా, నిర్మల, నాగమణి, సుకన్య, రాధ, ఉమాదేవి, స్వాతి, ఉమా, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల పేరుతో వ్యవసాయ భూములు అన్యాక్రాంతం

దమ్మపేట రూరల్ ,ఆగస్టు 12 ప్రభాతవార్త :

ఏజెన్సీ గిరిజన గ్రామాలలో ఉన్న ఆదివాసీలకు పట్టాభూములను రిజిస్ట్రేషన్ చేయాలంటే ఎన్నో విధాలుగా సంబంధిత శాఖాధికారులు ఇబ్బంధులు పెడుతున్నారని, కానీ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సర్వే నంబర్ 1458లో అనేక అక్రమ రిజిస్ట్రేషన్‌లు కోకొల్లలుగా గిరిజనేతరులుకు బాహాటంగా జరిగాయని గిరిజన బాధిత రైతులు కొందరు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటి పైన ఉన్నత స్థాయి రెవిన్యూ అధికారులు బహిరంగంగా విచారణ చేపట్టాలని అక్రమార్కులను వెలికి తీయాలని సోమవారం ఓ ప్రకటనలో కోరారు. మండలంలో ఉన్న సదరు సర్వే నంబర్‌లో దాదాపుగా అసైన్డ్ భూమి వందల ఎకరాలు ఉన్నట్లు గిరిజనులు కొందరు ప్రభాతవార్త దృష్టికి తీసుకువచ్చారు.ఇట్టి సర్వేనంబర్ గల ప్రభుత్వ భూమిలో కొందరు దళారులు స్వాతంత్ర్య సమరయోధుల దగ్గర నుండి కొనుగోలు చేసినట్లు నకిలీ పత్రాలు సృష్టించి మరీ వాటిని అక్రమంగా రిజిస్ట్రేషన్‌లు చేపించినట్లు గిరిజనులు వాపోతున్నారు. అసలు ఆనాడు ఫ్రీడమ్ ఫైటర్‌లకు అట్టి సర్వేనంబర్ లో ఎక్కడా కూడా వ్యవసాయ సాగు భూమి అధికారికంగా ప్రభుత్వం మంజూరు చేయ లేదని,ఒక వేళ మంజూరు చేసి ఉంటే అట్టి వ్యవసాయ భూమికి పోడి ఐనట్లు రికార్డులలో ఎక్కడా సంకేతాలు చూపడం లేదన్నారు. గత మూడేళ్ళ క్రితం అంటే దాదాపుగా 2021లో అప్పటి జిల్లా కలక్టర్ సమక్షంలో నాటి సర్వేయర్ ఆధ్వర్యంలో 1458 సర్వేనంబర్ మొత్తం ఎంజాయ్‌మెంట్ సర్వే జరిపి ఒక ప్రత్యేక లిస్ట్ తయారు చేసినట్లు గిరిజనులు కొందరు చర్చించుకుంటున్నారు. ఐతే అట్టి ఎంజాయ్‌మెంట్ సర్వేలో దాదాపుగా ఎక్కువ శాతం సాగు భూమిలో గిరిజన రైతుల పేర్లు ఉన్నట్లు పేర్కొంటున్నారు. అందువల్ల రెవిన్యూ సర్వేయన్ సంబంధిత 2021నాటి ఎంజాయ్ మెంట్ సర్వేలిస్ట్‌ను బయటపెట్టకుండా గోప్యంగా ఉంచుతున్నట్లు గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఇట్టి సర్వేనంబర్ లో గిరిజనేతర రైతులు తమకున్న అడ్డ దారిలో దర్జాగా పట్టాలను పొందు తున్నారని, అర్హులైన గిరిజనులకు, భూమిలేని నిరుపేదలకు మాత్రం రిజిస్ట్రేషన్ పట్టాలను చేయడం లేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి అక్రమ రిజిస్ట్రేషన్‌లు గత మూడేళ్ళక్రితం మూడు పువ్వులు ఆరుకాయలుగా వికసించి, పలువురి గిరిజనేతర రైతులకు స్వేచ్ఛను కలిగించాయి. ఐతే ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌ల వెనుక పెద్దపెద్ద బడా నాయకుల హస్తం ఉన్నట్లు గిరిజనులు వాపోతున్నారు. అందుకే వారిని ఎదురించి ఏమీ ప్రశ్నించలేకనే తాము కష్టపడి పోడు చేసుకొని అనుభవంలో ఉన్న వ్యవసాయ భూములకు పట్టాలను చేయించుకోలేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నట్లు ఆవేధన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నాగాని రెవిన్యూ శాఖ గానీ, జిల్లా అధికార యంత్రాంగం గానీ ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదంటే .. వీటి లోగుట్టు " పెరుమాళ్ళ " కే ఎరుక సుమి.

# " ఏకలవ్య 'లో మౌలిక వసతులు కల్పించండి

దమ్మపేట రూరల్ ,ఆగస్టు 12 ప్రభాతవార్త :

గిరిజన విద్యార్ధులకు మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గిరిజన గ్రామాలలో ఏకలవ్య పాఠశాలలను అనాడు వైభవంగా ప్రాంభించింది. కానీ నేడు అవి మౌలిక సదుపాయలకు నోచుకోక అస్తవ్యస్తంగా ఉన్నాయంటూ విద్యార్ధుల తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మండలంలోని గండుగులపల్లి ఏకలవ్య పాఠశాల కు విద్యార్ధులను కలవడానికి వచ్చిన తల్లిదండ్రులకు అక్కడి వసతి సౌకర్యాలను చూసి తీవ్ర నిరాశకు లోనయ్యారు. విద్యార్ధులను ఎకలవ్య పాఠశాలలో చేర్పించితే నాణ్యమైన విద్యతో పాటుగా వారి జీవితాలు బంగారు భవిష్యత్తులో ఉంటాయని కలలుకన్న తల్లిదండ్రులకు నిరాశను మిగిల్చిందని తల్లిదండ్రులు వాపోతున్నారు. కనీసం పరిసరాలు శుభ్రంగా లేవని, ఈగలు,దోమలతో విద్యార్ధులతో అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. పాఠశాలలో కనీసం త్రాగునీటి వసతి లేదని, విద్యార్ధులకు అందించాల్సిన ఆమార మెనూ సక్రమంగా అందించడంలేదన్నారు. ప్రతి నెలా కనీసం పేరెంట్స్ సమావేశాలు ఏర్పాటు చేయడంలేదని, విద్యార్ధులకు సరిపడ తరగతి గదులు లేవని ఆవేధన చెందారు. ఇతర రాష్ట్రాల భోదన



సిబ్బంధి స్థానికంగా ఉన్న పాఠశాల గదులను ఉపయోగించుకోవడంతో విద్యార్ధులకు గదులు సరిపడక అనేక అవస్థలు పడుతున్నారని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ పాఠశాల పురోగతిపై జిల్లా కలక్టర్, ఐటిడిప పివో,విద్యాశాఖాధికారులు, దృష్టి సారించి విద్యార్ధులకు నాణ్యత కలిగిన విద్యను అందించాలని, మౌలిక వసతులను బాగుపరచాలని విద్యార్ధుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల ఒక్క రోజు సమ్మె

దమ్మపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త:



పలు సమస్యల సాధనలో భాగంగా గ్రామ పంచాయతీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద సోమవారం ఒక్కరోజు సమ్మె చేపట్టారు. ఈ సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జునరావు మాట్లాడుతూ జీవోనెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయతీ కార్మికులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని, మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ళ తరబడి సమస్యలపై కార్మికులు ప్రభుత్వాలపై ఉద్యమాలు చేస్తున్నా వారి సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. కాని సఫాయి కార్మికులకు వారి పరిధిలో లేని పనులు అప్పజెపూ_ త కార్మికులు మరణిస్తున్నా ప్రభుత్వాలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాయని అన్నారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పిఇఎఫ్ ఇఎస్ఇ సౌకర్యం కల్పించాలని, విధి నిర్వహణలో మరణిస్తే రూ.10లక్షలు ఇవ్వాలని, దహన సంస్కారాలు రూ.30వేలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిస్కరించని ఎడల సెప్టెంబర్ 8 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, యశోద, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం అధిక ధరలను నియంత్రించండి

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్ డిమాండ్

**కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:** కామేపల్లి మండలంలో వైన్ షాపులలో నిర్వహకులు అధిక ధరలకు మద్యంను విక్రయిస్తున్నారని అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్ సోమవారం ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.బెల్ట్ షాపులో ఉన్న మద్యం వైన్ షాపులో దొరకకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.సామాన్యుడు ఇంట్లో ఫంక్షన్ జరిగితే రెండు కోటర్లు అడిగితే ఒక కోటర్ ఇస్తానని ఇష్టమైతే తీసుకో లేకపోతే లేదని, నా ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముకుంటా అని కౌంటర్‌లో అమ్మే వ్యక్తి అనడం విచ్చలవిడిగా మందు దొరుకుతుందని చెప్పడానికి నిదర్శనం అన్నారు.బెల్ట్ షాప్ యజమానులకు మబ్బు కోటరు రూ.145లు, ఐవి కోటరు రూ.195లకు విక్రయిస్తున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో వైన్ షాప్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డి.ప్రవీణ్, మామిడాల జెనైట్, కొపల శ్రీను, మామిడాల సురేష్, మామిడాల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.






# పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త



పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, జీవోనెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జునరావు డిమాండ్ చేశారు. పలు డిమాండ్‌ల సాధనలో భాగంగా రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం పంచాయతీ కార్మికులు ఒక్కరోజు సమ్మెను స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల్లో సీనియార్టీ గుర్తించి కార్యదర్శులుగా గుర్తించాలని, ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతుందని అన్నారు. వెట్టిచాకిరి చేయించుకుంటూ సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పిఇఎఫ్ ఇఎస్ఇ సౌకర్యం కల్పించాలని, విధి నిర్వహణలో మరణిస్తే రూ.10లక్షలు ఇవ్వాలని, దహన సంస్కారాలు రూ.30వేలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపిడిఓ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కేశుపాక నర్సింహారావు, ముత్తారావు, వెంకటప్పయ్య, మల్లయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# 14న ఉచిత బస్ పాస్ మేళ

దమ్మపేట, ప్రభాతవార్త:

ఈనెల 14న దివ్యాంగులకు దమ్మపేట పంచాయతీ కార్యాలయంలో ఉచిత బస్ పాస్ మేళ నిర్వహిస్తున్నట్లు సత్తుపల్లి ఆర్‌టిసి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ఓ ప్రకనటలో తెలిపారు. కావున మండలంలోని దివ్యాంగులు తమకు గల వైకల్య ధృవీకరణకు సంబంధించిన సదరం సర్టిఫికెట్‌ను తీసుకువచ్చి బస్‌పాస్‌లను తీసుకోవాలని తెలిపారు.

# సీఎం రేవంత్‌రెడ్డి వైరా సభకు భారీగా తరలిరండి

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి



**కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఈ నెల 15న వైరాలో జరుగు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు కామేపల్లి మండలంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలిరావాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయ కులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి సోమవారం పిలుపునిచ్చారు.ఈ మేరకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బహిరంగ సభకు భారీగా ప్రజలను తరలించేందుకు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు సారధ్యంలో జిల్లా,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సమాయత్త మవుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ శ్రేణులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజలు, రైతులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైరా సభకు భారీగా తరలిరండి

**రూ. 15వేల మంది పైగా సభకు హాజరు**

**రైతుల శ్రేయస్సు ప్రభుత్వ లక్ష్యం**

**కాంగ్రెస్ నేతలు భద్రు వెంకటేశ్వర్లు**

కారేపల్లి, ఆగస్టు 12,, ప్రభాతవార్త ః ఈ నెల 15న వైరాలో జరుగు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు సింగరేణి మండలం నుండి భారీగా ప్రజలు తరలిరావాలని కాంగ్రెస్ నేతలు మాజీ సర్పంచ్ దారావత్ బద్రు నాయక్, గద్దం వెంకటేవ్వర్లు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా కారేపల్లి ఎమ్మార్వో కార్యాలయం వద్ద మాట్లాడుతూ.... మండలం నుండి 15వేల మంది బహిరంగ



సభకు తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ సమాయత్తమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంక్షేమ పథకాలను మాత్రం నిరంతరాయంగా కొనసాగిస్తుందన్నారు. రైతులకు రుణభారం కాకూడదని, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇచ్చే అధిక ప్రాధాన్యతే రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని, రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని తెలిపారు. మొదటి విడతలో రూ. ఒక లక్ష రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దని 2వ విడత, 3వ విడతలో రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అండగా ఉండి సలహాలు అందించి రుణమాఫీ పథకంలో అర్హత కలిగిన ప్రతి రైతు లబ్దిపొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. గ్రామాల్లో నేతలు బహిరంగ సభకు నిర్దేశించిన లక్ష్యాన్ని అనుగుణంగా ప్రజలను తరలించాలని కోరారు.






## జాతర వేలం పాటలు మరోసారి వాయిదా

**ఆలయ ప్రాంగణమందు వన మహోత్సవం**

కారేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త



సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయితీ కోట మైసమ్మ తల్లి దసరా జాతరకు సంబంధించి దుకాణదారుల బహిరంగ వేలం పాట సోమవారం మరోసారి వాయిదా వేసినట్లు దేవాలయ కార్య నిర్వాహణాధికారి వేణుగోపాలచార్యులు తెలిపారు. బహిరంగ వేలంకు సంబంధించి డిపాజిట్ దారులు ఎవ్వరు ముందుకు రానందున వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మైసమ్మ వారి దేవస్థానం ఉసిరికాయలపల్లి గ్రామం నందు వన మహోత్సవంలో భాగంగా కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశానుసారం దేవాలయం ప్రాంగణం నందు ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ఖమ్మం విభాగం ఎం అనిల్‌కుమార్ దేవాలయ కార్యనిర్వాహణాధికారి కె వేణుగోపాలచార్యుల సమక్షంలో వివిధ రకాల పూలమొక్కలు , పండ్ల మొక్కలు నాటారు. కాగా ఇటీవల మైసమ్మ దేవాలయంలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ చౌహాన్ బదిలీపై కారేపల్లి సంతకు వెళ్లగా ఎండోమెంట్ సిబ్బంది శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ రవికుమార్, ఆలయ అర్చకులు కొత్తలంక కైలాస్‌శర్మ, సిబ్బంది పగడాల మోహన్‌కృష్ణ, పర్సా సాయి, లలిత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

**పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య**

కారేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త ః కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిస్తూ క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కస్తూరిబా విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య సోమవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గత నెలలో అనారోగ్యానికి గురై మృతి చెందిన ఉద్యోగులు 5గురికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ... సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకపోవడంతో తీవ్ర నిరాశ నిస్పృహలకు గురి కావడంతో పాటు అనారోగ్యానికి గురై అర్థాంతరంగా మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలలో పలువురు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేయాలని తక్షణమే బేసిక్ పే చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి ఆరోగ్య భీమా రూ. 5లక్షలు మృతి చెందిన ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా రూ. 10లక్షలు పదవి విరమణ పొందిన వారికి ప్రభుత్వం రూ. 10లక్షలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం విజయలక్ష్మీ, కే కవిత, జి అన్నపూర్ణ, ఎం స్వాతి, సీత, కళ్యాణి, అధ్యాపకులు బి స్రవంతి, ఏ శ్రీలత, బి రమ, నాన్‌టీచింగ్ సిబ్బంది కోటమ్మ, పాల్గొన్నారు.

## వ్యవసాయ రుణం పొందిన ప్రతి రైతుకూ రుణమాఫీ వర్తింపచేయాలి



**జిల్లా మైనార్టీ నాయకులు ఎస్‌కె గౌసుద్దీన్**

కారేపల్లి, ఆగస్టు 12,, ప్రభాతవార్త షరతులతో పని లేకుండా వ్యవసాయ రుణం పొందిన ప్రతి రైతుకూ రుణమాఫీ వర్తింపజేయాలని జిల్లా మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, సింగరేణి మాజీ వార్డు సభ్యులు ఎస్‌కె గౌసుద్దీన్ ప్రభుత్వాన్ని సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కారేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం 2018, అంతకు ముందు ఉన్న రైతులు తీసుకున్న రుణాలకు మాఫీ అంటూ షరతులు విధించడం సరికాదన్నారు. ఆ షరతుల వల్ల చాలా మంది రైతులు రుణమాఫీ పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సంబంధించి మీ సేవ పాణి నకళ్ళ ద్వారా రుణాలు పొందిన రైతులకు కూడా రుణమాఫీ ఇవ్వాలన్నారు. కొన్ని బ్యాంకులు చిన్న చిన్న కారణాలతో రైతులకు రుణమాఫీ ఇవ్వకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. వ్యవసాయపరంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఆర్థికపరంగా నష్టాలకు గురవుతున్న రైతాంగానికి ప్రభుత్వమే సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి, వ్యవసాయ అవసరాల కోసం రుణాలు తీసుకున్న రైతులందరికీ రూ. 2లక్షలు రుణమాఫీని అమలు చేయాలని గౌసుద్దీన్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మణికంఠ నాగేశ్వరరావు, ఖలీలుల్లా ఖాన్, సద్దాం, ఫిరోజ్, దివ్యాంగుల సంఘం నేత కొణిదెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లు పరిష్కరించాలని రైల్వే కార్మికుల ధర్నా

**పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలి**

కారేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త ః



పాత పెన్షన్ విధానం రైల్వే కార్మికుల పలు రకాల డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కారేపల్లి రైల్వే స్టేషన్‌లో ధర్నా చేపట్టారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, జనరల్ సెక్రటరీ డా॥ శంకర్‌రావు, డీఎస్ రవీందర్‌ల పిలుపుమేరకు డోర్నకల్ సెక్షన్ మజ్దూర్ యూనియన్ అసిస్టెంట్ సెక్రటరీ భూక్యా బాలాజీ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులచే ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో భాగంగా తమ ప్రధానమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని కోరారు. పాత పెన్షన్ పునరుద్దరణ, కోవిడ్ సమయంలో నిలిపివేసిన 18నెలల డీఏను వెంటనే విడుదల చేయాలని, 18పే కమిషన్ ప్రకటించాలన్నారు. దీంతో పాటు సీనియర్ సిటిజన్లకు రాయితీ పునరుద్దరణ ప్రకటించి, కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ యూత్ కో కన్వీనర్ నల్లమాద రమేష్, పరిటాల మధు, మంగీలాల్, ఎం శ్రీను పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

**కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమం**

**రెవిన్యూ సమస్యలపూఐ దరఖాస్తులు**

కారేపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త ః ప్రజా సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కారేపల్లి మండలంలో కొనసాగుతుంది. కారేపల్లి మండల తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం మండల పరిధిలో వివిధ శాఖలలో పనిచేసే సంబంధిత మండల స్థాయి అధికారులు హాజరైయ్యారు. ఈ ప్రజావాణిలో పాల్గొని ప్రజల నుండి తమ సమస్యలపై ధరఖాస్తులను స్వీకరించారు. మండలంలో అధికంగా భూ సమస్యల నుండి ఎక్కువ ధరఖాస్తులు రావడం గమనార్హం. సోమవారం జరిగిన ప్రజావాణిలో 12 ధరఖాస్తులు రాగా రెవిన్యూకు సంబంధించినవి ప్రధానంగా భూ సమస్యలకు సంబంధించి పరిష్కారం చూపాలని రెవిన్యూ అధికారులను పలువురు రైతులను కోరుతున్నారు. గతంలో ఇష్టారాజ్యంగా రెవిన్యూ అధికారులు చేసిన తప్పులకు మాకు భూ సమస్యలు తలెత్తేయని తమ ఫిర్యాదులు బాధితులు



చేస్తున్నారు. 6 పంచాయితీ రాజ్‌కి సంబంధించినవి 6ధరఖాస్తులు వచ్చాయి. ఇందులో ప్రధానంగా ఆసరా ఫించన్లు, గృహజ్యోతి, సిలిండర్, సబ్సిడీలపై పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల తహాశీల్దార్ ఎస్ సంపత్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఎంపీడీవో రమేష్‌తో పాటు పలువురు అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిన్నీస్ బుక్ ఆఫ్‌లో వరల్డ్ రికార్డు సాధించిన "చదువుల తల్లి "

### పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు : సీఐ కిరణ్

### విజేతలకు "బాలరత్న" అవార్డులు అందించిన సీఐ

**సత్తుపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

పిట్ట కొంచెం కూత గనం అనే నాణుడిని చిన్న వయస్సులోనే స్క్వేర్ అండ్ రూట్స్‌లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సత్తుపల్లి పట్టణ సీఐ టి.కిరణ్ కుమార్తె టి. శ్లోకా కిరణ్ రికార్డు సాధించి తండ్రిని మించిన తనయిగా రికార్డు సృష్టించింది. సత్తుపల్లి మండలం, బి.గంగారంలోని సాయి స్ఫూర్తి డీఏవి స్కూల్ ఇనిస్టిట్యూట్‌లో సెర్మని సలబ్రేషన్స్ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పట్టణ సీఐ టి. కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు శ్రద్ధ, దీక్ష, పట్టుదల ఉంటే సాధించలేనిదంటూ ఏమీ ఉండదని విద్యార్థులు చదువును ఇష్టంగా చదువుకొని ఎంచుకున్న వృత్తిని నిబద్దతతో నిర్వహిస్తే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. స్కూల్ ప్రీపెక్ట్స్ గా విజయాన్ని సాధించిన విజేతలకు బాధ్యతలను గుర్తు చేశారు. స్క్వేర్ అండ్ రూట్స్‌లో (వర్గీకరణ, మూలాలు)లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన చిరంజీవి టి. శ్లోకా కిరణ్‌ను సిఐ టి. కిరణ్ ప్రత్యేకంగా అభినందించారు. హైదరాబాదులో రామానుజ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ సొసైటీ వారిచే నిర్వహించ బడిన భారత నాట్య పోటీల్లో బాలరత్న అవార్డులను పొందిన విజేతలకు కాకినాడ ఏలూరులో నిర్వహించబడి కూచిపూడి నాట్య పోటీల్లో విజతేలుగా నిలిచిన బాలికలకు బహుమతులు, జ్ఞాపికలను సిఐ టి. క కిరణ్ చేతుల మీదుగా అందజేసి వారిని ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల హెడ్ మాస్టర్ తణుకు శేష సాయిశ్రీ మాట్లాడుతూ విద్యార్థులో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందకు ప్రజా స్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, 6 నుండి 12 తరగతుల వరకు 600 మంది విద్యార్థులు ఎలక్ట్రానిక్ ఈవిఎంల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, లిటరరీ, స్పోర్ట్స్, నాలుగు హౌస్‌ల లీడర్స్ ను, హెకో క్లబ్, లా క్లబ్, ఫైనాన్స్ క్లబ్, స్కూల్ ప్రిపెక్ట్స్ లను ఈ ఎలక్షన్ విధానాల ద్వారా ఎన్నుకున్నారని ఆమె తెలిపారు. ఎన్నికల్లో విజయాన్ని సాధించిన విజేతలచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పిడి కె. కుమారస్వామి, పీఈటి రామిశెట్టి, స్కాడ్స్ మాస్టర్ వాసుదేవరావులను, స్కాడ్స్ అండ్ గైడ్స్ విద్యార్థులను సాయి స్ఫూర్తి గౌవర చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి, డీఏవి తెలంగాణ జోన్ రీజనల్ ఆఫీసర్ జిఆర్‌కె. ప్రసాద్, సాయి స్ఫూర్తి కళాశాల సెక్రటరీ దాసరి ప్రభాకర్‌రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, సాయి స్ఫూర్తి కళాశాల ప్రిన్సిపల్ శేషా రత్నకుమారిలు అభినందించారు.






## ఉపాధ్యాయులకు శిక్షణ

**కల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

కల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లెక్కలు, సాంఘీక శాస్త్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు శిక్షణా తరగతులు కల్లూరులో




సోమ, మంగళవారాల్లో జరుగుతున్నట్లు ఎంఈఓ దామోదర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కల్లూరు, తల్లాడ, ఏన్కూరు మండలాల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పరిధిలో ఉపాధ్యాయులకు లెక్కలు, సాంఘీక శాస్త్రములలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు శిక్షణా తరగతులు రెండు రోజుల పాటు జరుగుతున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు మెరుగైన స్థాయిని శిక్షణ నిచ్చి పెంపొందించేందుకు ఈ శిక్షణా తరగతులు జరుగుతున్నాయని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నివేదిత, రిసోర్స్ పర్సన్లు మౌలాలి, చక్రపాణిలతో పాటు మూడు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే నిరాధార మాటలు తిప్పికొట్టిన డా. మట్టా

**వేంసూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

వేంసూరు మండల కేంద్రంలోగల రైతు వేధిక భవన్‌లో వేంసూరు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు 15న వైరాలో నిర్వహించ తలపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను చేయాలని పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభలో రూ. రెండు లక్షల రుణమాఫీ విడుదల కార్యక్రమం మరియు పాడి పంటలకు సీతారామప్రాజెక్టు నీటి విడుదల వంటి అద్భుతమైన ఈ రెండు కార్యక్రమాలు ఖమ్మం జిల్లాలో మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర సామాచార శాఖ మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో ఆగస్టు 15న నిర్వహించనున్నట్లు డా. మట్టా దయానంద్ తెలిపారు. సత్తుపల్లి నియోకవర్గం మరియు వేంసూరు మండలం నుండి రైతు సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. అలాగే మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన నిరాధారణ ఆరోపణల పై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా మట్టా దయానంద్, వేంసూరు కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు సోమిరెడ్డిలు తీవ్రంగా మంపడ్డారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ,వేంసూరు మండల కాంగ్రెస్ కమిటీ మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ యూత్, సభ్యులు పాల్గొన్నారు.



## వట్టికొండ సురేష్‌బాబు సంతాపసభలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే

**కొత్తగూడెం, ఆగస్టు 12 - ప్రభాతవార్త:**

కమ్మ సంఘం భవనలో జరిగిన సీనియర్ న్యాయవాది వట్టికొండ



సురేష్‌బాబు దశదిన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ, పోట్ల నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కొరకే ప్రజావాణి ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సీహెచ్ సుధాకర్ తెలిపారు.స్థానిక కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సాధ్యమైనంతవరకు ఆయా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ....ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఖమ్మం కలెక్టరేట్‌కు వెళ్ళకుండానే ఇక్కడే ప్రజావాణిలో అన్నిశాఖల మండల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో ప్రభాకర్‌రెడ్డి, ఏవో బి.తారాదేవి, మిషన్ భగీరథ ఏఈఈ బి.సతీష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ, ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతిగృహం సంక్షేమ అధికారి జే.వేణు, ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం రమేష్,తులసి దాసు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటి కోసం ఆయకట్టు రైతుల ఎదురుచూపులు

**కల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

కల్లూరు సాగర్ ఆయకట్టు డివిజన్ పరిధిలోని కల్లూరు, తల్లాడ మండలాల రైతులు గత కొన్ని రోజులుగా ఎదురుచూస్తున్నారు. సాగర్‌లోకి నీరు రావడంతో పంటలను సాగు చేసుకునేందుకు కల్లూరు, తల్లాడ మండలాల పరిధిలో 50 వేల 25 ఎకరాలు ఆయకట్టు ఉంది. చెరువులు ఆయకట్టు పరిధిలో 13,336 ఎకరాలు ఎత్తిపోతల పథకాల పరిధిలో 4018 ఎకరాల ఆయకట్టు ఉంది. వీటి పరిధిలో 40 వేల మందికి పైగా రైతులు సాగర్ నీరు వస్తాయని ఆయకట్టు పరిధిలో సాగర్ నీరు కల్లూరు డివిజన్‌కు విడుదల చేయడంలో ఆలస్యం నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. చెరువులు, కుంటలు, బోరు బావులు, నేల బావులు ఆయకట్టు పరిధిలో పంటలు ఆహ్లాదకరంగా, పచ్చదనంగా పెరుగుతుండటంతో సాగర్ ఆయకట్టు పరిధిలో నీటిని అందించడంలో ఆలస్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. చెరువులు, కుంటలు, బోరు బావులు, నేల బావులు ఆయకట్టు పరిధిలో పంటలు ఆహ్లాదకరంగా, పచ్చదనంగా పెరుగుతుండటంతో సాగర్ ఆయకట్టు పరిధిలో నీటిని అందించడంలో ఆలస్యం వహిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ దాటిపోతున్నందున త్వరితగతిన నీటిని విడుదల చేసి పంటలు వేసేందుకు పండించేందుకు సహకరించాలని అధికారులు, ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.



# ఆరవ రోజుకు చేరిన దివ్యాంగుల నిరసన దీక్షలు

నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త

దివ్యాంగుల ఆత్మ గౌరవంను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన దీక్షలు సోమవారం నాటికి ఆరవ రోజుకు చేరాయి. దివ్యాంగుల రిజర్వేషన్ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాదాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసనదీక్షా శిబిరంను నేలకొండపల్లి మండల టిడిపి ఉపాధ్యక్షుడు గోగినేని వెంకట సీతారామారావు, సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు సందర్శించి తమ మద్దతును, సంఘీభావం తెలిపారు. ఈ నిరసన దీక్షా శిబిరంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, కార్యదర్శి చిర్రా బిక్షం, సంఘం



నాయకులు ఎర్రం రామారావు, గడిపూడి భాస్కరరావు, దేగల వేణు, మల్లెల రమాదేవి, ఎస్.కే.వహీద్, నాగయ్య, నాగేశ్వరరావు, శీలం గోపి, ప్లాపింజర కోటేశ్వరరావు, ఏసు, ప్రసన్నకుమార్, కుమ్మరి లక్ష్మయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ చదరంగం పోటీలో ద్వితీయ స్థానం దక్కించుకున్న పాల్వంచ విద్యార్థిని

నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఈ నెల 10,11 తేదీలలో తమిళనాడులోని తిరుచ్చిలో జరిగిన అంతర్జాతీయ చదరంగం పోటీలలో వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని పాల్వంచకు చెందిన నవభారత్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని సంకె ప్రదీప్త ఆరాధ్య ద్వితీయ స్థానం సాధించింది. విజేత సంకె ప్రదీప్త ఆరాధ్యకు వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఆర్.రవిచంద్రన్, ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ గోల్డ్‌మెడల్‌తో బహుకరించి సత్కరించారు. విజేత సంకె ప్రదీప్త ఆరాధ్యను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్‌ప్రెసిడెంట్స్ కడవెండి శ్రీనివాస్, రేగూరి హనుమంతరావు, జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, కొరట్లగూడెం



మాజీ ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి ప్రత్యేకగా అభినందించారు. విజేత సంకె ప్రదీప్త ఆరాధ్యకు ఈ నెల 25వ తేదీన ఖమ్మం నగరంలో జరిగే వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ మీటింగ్‌లో సన్మానం చేయనున్నట్లు వారు తెలిపారు.

## కామేపల్లి గ్రంథ పాలకురాలు లలిత కుమారికి ఉత్తమ అవార్డు

కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:




కామేపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకురాలుగా పనిచేస్తున్న ఎస్.లలితకుమారి కి ఉత్తమ అవార్డును సోమవారం అందజేశారు. ఉత్తమ గ్రంథపాలకుల దినోత్సవం సందర్భంగా లలితకుమారి ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను ఉత్తమ అవార్డును ప్రధానం చేశారు. హైదరాబాద్ కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెకు గ్రంథాలయం సంస్థ రాష్ట్ర చైర్మన్ రియాజ్ చేతుల మీదుగా అందజేశారు. లలి తకుమారిని అభినందించారు. విశిష్ట సేవలు అందించినందుగాను ఆమెకు ఉత్తమ అవార్డును ప్రదానం చేశారు. లలిత కుమారి కృషి, పట్టుదలను ప్రశంసించారు. కాగా ఉత్తమ గ్రంథపాలకురాలుగా అవార్డు స్వీకరించిన లైబ్రేరియన్ లలితకుమారికి మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు, పాఠకులు, చందాదారులు హర్షం వ్యక్తం చేశారు.

## వాయినాడు వరద బాధితులకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరణ

కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:



కామేపల్లి మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలోని వాయినాడు వరద బాధితుల సహాయార్థం సోమవారం విరాళాలను సేకరించారు. తహశీల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కిరాణా షాపులలో విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, మండల నాయకులు బాదావత్ శ్రీను లు మాట్లాడుతూ.... వర్షాల వల్ల విపత్తుల పరిస్థితుల్లో మానవతా దృక్పదాన్ని చాటుకొని తమ వంతు ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు. కామేపల్లిలో అధికారులు, చిన్న చిన్న వ్యాపారస్తులు తమ వంతు సహకారం ఇచ్చిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ మంగీలాల్, ఎస్కె హుస్సేన్, ఏర్పుల శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్

కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం గ్రామ శివారు సీఎం తండాకు చెందిన బోడా సోని దశదినకర్మకు డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబుయాదవ్ సోమవారం హాజరై వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. బోడ భద్రు, బోడా అము, రాంబాబు, చిరంజీవి, బిక్కులాల్, నాగరాజులకు మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో భూక్యా నాగేంద్రబాబు, బానోత్ లక్ష్మానాయక్, ధరావత్ విన్ని బాబు, భూక్యా శ్రావణ్‌కుమార్, ధర్మసోతు రవి, బోడా బావుసింగ్, లావుడ్యా బాలాజీ తదితరులు పాల్గొన్నారు.






## విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట

కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త :




విద్యుత్ శాఖాధికారులు కామేపల్లి మండలం కొత్తలింగాల సెక్షన్‌లోని బర్లగూడెం గ్రామంలో సోమవారం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా వ్యవసాయ మోటార్‌లకు కెపాసిటర్లు బిగించడం వలన కలిగే లాభాలు, మోటార్లపై పడే ఓల్టేజీ, హెచ్చుతగ్గులు, ట్రాన్స్‌ఫార్మర్లపై పడే ఓవర్ లోడ్, విద్యుత్ భద్రత సూచనలుపై రైతులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డివిజన్ ఇంజనీర్ రామారావు, కొత్త లింగాల ఏడీఈ వైవి ఆనంద్, కొత్తలింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు, కొత్త లింగాల విద్యు శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం హుండీల లెక్కింపు

కామేపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ దేవాలయం హుండీలను ఖమ్మం దేవాదాయ శాఖ పరిశీలకులు అనిల్‌కుమార్ పర్యవేక్షణలో నిర్వహణాధికారి నల్లమోతు శేషయ్య సమక్షంలో సోమవారం లెక్కించారు. రూ.30,843లు ఆదాయం భక్తుల ద్వారా రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బడాటి వరప్రసాద్, బాచిమంచి పుల్లయ్య శర్మ, అర్చకులు, సిబ్బంది, భక్తులు టీ.సత్యమయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఆగస్టు 12 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గండుగులపల్లి పంచాయతీ రెడ్యాలపాడు గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలకు నూతనంగా ప్రహరీ గోడ మంజూరి కాబడింది. ఈ



ప్రహరీ గోడ నిర్మాణాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులు ఇబ్బంది పడకుండా మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పటంలో తెలంగాణకు పర్యాటకంగా గుర్తింపు తెస్తాం




**-టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధం**

**రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి**

**-బౌద్ధస్థూపం, భక్తరామదాసు ధ్యాన మందిరంలను సందర్శించిన డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు పొంగులేటి, జూపల్లి**



**నేలకొండపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్తః**
ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రంకు పర్యాటకంగా గుర్తింపు తెచ్చే ందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇందనశాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆయన చెప్పారు. సోమవారం నేలకొండపల్లి లోని దక్షిణ భారతదేశం లోనే అతిపెద్దదైన బౌద్ధసూపంను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇందనశాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబందాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామరెడ్డిలతో కల్సి సందర్శించారు. అనంతరం నేలకొండపల్లి గ్రామం లోని భక్తరామదాసు ధ్యాన మందిరంను వారు సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. అలాగే, నూతనంగా నిర్మాణం జరుగున్న భక్తరామదాసు ఆడిటోరియంను వారు సందర్శించి పరిశీలించారు. అంతకు ముందు బౌద్ధస్థూపం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బౌద్ధస్థూపం, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నిధుల కొరత లేదన్నారు. ప్రణాళికా ప్రకారం చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బౌద్ధ ప్రచారకులను ఇక్కడికి ఆహ్వానించాలని, బౌద్ధ పర్యాటక ప్రాంతాలను ప్రపంచపటంలో నిలపాలని ఆయన చెప్పారు. బౌద్దుల పండుగలను చూసి నేలకొండపల్లిలో ఉత్సవాలు నిర్వహించాలని ఆయన చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బౌద్ధ ప్రచారకులను ఈ ఉత్సవాలకు ఆహ్వానించాలని ఆయన చెప్పారు. బుద్దిస్ట్ సర్క్యూట్ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.10కోట్లు నిధులు మంజూర్ చేసిందని ఆయన చెప్పారు. అభివృద్ధి పనులను ప్రారంభించాలని, సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉన్న కట్టడాలను కాపాడుకుంటూ పాత ఆనవాళ్ళను వెలికితీసి రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. రోడ్ల వ్యవస్థను మెరుగు పర్చాలని, సమ గ్ర ప్రణాళిక రూపొందించి బౌద్దులను భాగస్వామ్యం చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి బౌద్ధస్థూపంను అభివృద్ధి చేస్తే గొప్ప పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఈ ప్రాంతంలో బుద్దిస్ట్ మ్యూజియంను ఏర్పాటు చేయాలని, అభివృద్ధికి సంభందించిన సమగ్ర నివేదిక తయారు చేయాలన్నారు. అండర్ గ్రౌండ్‌లో ఆనాటికి సంభందించిన శిలలు ఉన్నాయని ఆయన అన్నారు. సహజ సిద్దమైన జీవకళ ఉండి, అన్ని వసతులు ఉన్నాయని చెప్పారు. అభివృద్ధికి కావలసిన నిధులు మంజూర్ చేస్తామని ఆయన చెప్పారు. ఇక్కడి భక్తరామదాసు మందిరం ప్రాంతంలో మూజియం ఏర్పాటు చేసి భక్తరామదాసు ధ్యాన మందిరంను అభివృద్ధి చేయడమే కాక పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆధేశించారు. భక్తరామదాసు ధ్యాన మందిరంతో పాటు బౌద్ధస్థూపంను అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్‌శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగం అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తోందని ఆయన చెప్పారు. ఇతర దేశాల నుంచి బౌద్దులను ఇక్కడికి రప్పించేందుకు చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. ప్రతి నెలలో మంత్రులు, శాసనసభ్యులు ఇకరోజు పర్యాటక ప్రాంతాలకు వెళ్ళే విధంగా కార్యాచరణ చేయాలని ఆయన చెప్పారు. పర్యటకం పై ప్రచారం చేయడమే కాక ప్రజలలో ఆసక్తిని పెంచాలని ఆయన చెప్పారు. బౌద్ధస్థూపం, భక్తరామదాసు ధ్యాన మందిరం అభివృద్ధి పనులు, చెరువులలో బోటింగ్ సదుపాయంతో పాటు టాయిలెట్లు, హోటళ్ళు తదితర ఏమేమి పనులు చేపట్టాలో సమగ్ర నివేదిక తయారు చేసి ప్రణాళికాబద్దంగా కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలక్టర్‌ముజిమ్మిల్‌ఖాన్, పోలీసు కమీషనర్ సునీల్‌దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్ద చైర్మన్ రమేష్‌రెడ్డి, ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి-2 ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, చెన్నారం ఎంపిటిసి మెంబర్ బట్టపోతుల నాగమణి, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, చెరువు స్వర్ణ, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మైసా శంకర్, మామిడి వెంకన్న, వజ్జ శ్రీనివాసరావు, కడియాల శ్రీనివాసరావు, మీసా నాగేశ్వరరావు, రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, లక్కం ఏడుకొండలు, గుడిమళ్ళ మధు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొడాలి గోవిందరావు, అనంతు కాశయ్య, వందనపు నాగేశ్వరరావు, గుండా బ్రహ్మం, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, మంకెన వెంకటేశ్వరరావు, కిరణ్, భూక్య కోటేశ్వరరావు, కట్టెకోల నాగార్జున, రాయపూడి నారాయణరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల అంజనీ, రాయపూడి శ్రీనివాసరావు, గోళ్ళ శ్రీనివాసరావు, కడియాల నరేష్, పర్యాటక శాఖాధికారులు, జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలి

**- అధికారులను ఆదేశించిన ఎస్పీ రోహిత్‌రాజు**




**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 12 – ప్రభాతవార్త:**
గ్రీవెన్స్‌డే కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షనమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. మొత్తం ఏడుగురు బాధితులు ఎస్పీని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుసుకున్నారు. ఇందులో నలుగురు బాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాపనయం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీ తెలియజేశారు. ఒక బాధితురాలు తనను తన పిల్లలను గత మూడు సంవత్సరాలుగా తన భర్త పట్టించుకోవడం లేదని, తమకు న్యాయం చేయాలని కోరారు. మరో ఇద్దరు బాధితులు ఇటీవల తమ ఇండ్లలో జరిగిన దొంగతనం




కేసుల విషయమై దొంగలను పట్టుకొని పోగొట్టుకున్న తమ సొత్తును తమక అందే విధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు. ఈఏడుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

## మంత్రి జూపల్లిని సత్కరించిన ఖమ్మం సాంస్కృతిక సారథులు

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 12, ప్రభాతవార్త:**



పర్యాటక సాంస్కృతిక ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా పిఆర్సి పెరిగిన సందర్భంగా రెండు నెలల జీతం సారథి కళాకారులకు అందించారు. ఖమ్మం జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు జూపల్లిని సోమవారం శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అనంతరం మనకు రావాల్సిన బకాయిల గురించి మంత్రికి తెలియజేశారు. త్వరలో వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి జూపల్లి సత్కరించి వారిలో ఖమ్మం సారథి కళాకారులు కాల్వకట్ల జాన్, మిమిక్రీ సుధాకర్‌రావు, పరకాల అజయ్, మాచర్ల కృష్ణ, బంక భద్రయ్య, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 12 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ నెల 15న పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా అధికారులతో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ నెల 15న జీఎం కార్యాలయం ఆవరణంలో, మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్నిఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు డి.శ్యామ్‌సుందర్, డి.వెంకటేశ్వర్లు, కె.వెంకట్రావు, ఎస్.రమేష్, మదుసూదన్, సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నిషేదిత గంజాయిని పట్టుకున్న వన్‌టౌన్ పోలీసులు

**- జిల్లాకు గంజాయికిట్లు అందజేత**

**- గంజాయి తాగిన వారిని గుర్తించడం ఇక సులభమే**

**- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రెహమాన్**

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 12 – ప్రభాతవార్త:**



నిషేదిత గంజాయిని బైక్‌పై తరలిసునతన్న శేషగిరినగర్‌కు చెందిన మోహన్‌కృష్ణ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వదనద నుంచి 6.69 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ రెహమాన్ వివరాలు వెల్లడించారు. ఆంధ్ర రాష్ట్రం చింతూరులో గంజాయి కొనుగోలు చేసి తాగే వారికి కొత్తగూడెంలో అమ్ముతునర్నాడని తెలిసింది. అతని వాంగ్మూలం ప్రకారం సోమవారం గంజాయి తాగేవారు అయిన కొత్తగూడెం రైటర్‌బస్తీకి చెందిన ఇద్దరిని, బర్మాక్యాంప్‌కు చెందిన ఎండీ అమన్ అలియాస్ హైమద్, చుంచుపల్లి గాంధీకాలనీకి చెందిన సాదిక్ పాషా, కూలీలైన్‌కు చెందిన జంగిలి రేవంత్‌లను పట్టుకొని అరెస్టు చేశామన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి నిర్మూలనలో భాగంగా డీజీఎం జితేందర్, అడిషనల్ డీజీ సందీప్ సందిల్య ప్రతీ జిల్లాకు గంజాయి కిట్లను పంపించడం జరిగింది. ఎవరైనా గంజాయి తాగిన వెంటనే ఆ కిట్లను ఉపయోగించికిట్స్ రిపోర్టు ఆధారంగా వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది. జిల్లాలో గంజాయి నిర్మూలనలో భాగంగా కొత్తగూడెం పట్టణం, డివిజన్ ప్రాంతాల్లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తన కింది అదికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాటిలో భాగంగా విస్తృతంగా తనిఖీలు చేయడం జరుగుతుంది. ఎవరైనా దొంగతనంగా నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయి తాగితే దొరకరని భావించి దొంగచాటుగా గంజాయి తాగుతున్న వారు దర్జాగా తిరుగుతుంటే గంజాయి కిట్లతో చెక్ చేసి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.